



బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా ఫిక్కి నాగేంద్ర

- ఇతర పార్టీలకంటే బీజేపీ భిన్నమైనది
- పార్టీ కోసం కష్టపడితే ఉన్నత పదవులు
- రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : ఏ రాజకీయపార్టీకైనా సంస్థాగతపరమైన బలం.. ఏ రకమైన కార్యాచరణతో ముందుకెళతామనేది ప్రధానంగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. రాజమహేంద్రవరం బీజేపీ కార్యాలయంలో మంగళ వారం నిర్వహించిన సమావేశంలో జిల్లా నూతన అధ్యక్షుడిని ప్రకటించారు. కొవ్వూరుకు చెందిన ఫిక్కి నాగేంద్ర జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అనంతరం పురందేశ్వరి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిని ఏకాభిప్రాయంతో ఎన్నుకున్నామన్నారు. ఇతర పార్టీలకంటే బీజేపీ భిన్నమైనది అని.. పార్టీకి అంకిత భావంతో పనిచేస్తే సాధారణ కార్యకర్తలు ఏ స్థాయికైనా సరే ఎదిగే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు అవ్వాలని ఆశించవచ్చని కానీ అందరికీ అవకాశం ఉండదన్నారు. ఆశించిన వారు నిరాశ చెందకుండా పార్టీ బలోపేతానికి పాటుపడాలన్నారు. పోటీ ఎన్నికల వరకూ మాత్రమే పరిమితం చేయాలన్నారు. నీ వర్గం, నా వర్గం అని భావించకూడదన్నారు. రాజమహేంద్రవరం జిల్లాలో లక్ష పైబడి సభ్యత్వాలు నమోదు చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు, నాయకులు బొమ్ముల దత్తు, రేలంగి శ్రీదేవి, మాలతీరాణి తదితరులు పాల్గొన్నారు.


నాగేంద్రకు నియామకపత్రం అందజేస్తున్న మాలతీరాణి.. చప్పట్లు కొట్టి అభినందనలు తెలియజేస్తున్న పురందేశ్వరి

రోడ్ కం రైలు బ్రిడ్జి కింద మంటలు

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 21(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం దోబీఘాట్ సమీపంలో రోడ్డుకం రైలు బ్రిడ్జి కింద స్తంభం వద్ద పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి.నగరంలోకి వచ్చిన వారు చూడడానికి.. నగర సంస్కృతిని ఇనుమడింప చేసేవిధంగా గత పుష్కరాల సమయంలో అట్ట సిమెంతో తయారు చేసిన నృత్య బంగిమల పెయింటింగ్‌లు అమర్చారు.ఆ అచ్చు బొమ్మ వద్ద మంగళవారం గుర్తుతెలియని వ్యక్తులు చెత్త తగలబెట్టడంతో అది ఆ పెయింటింగ్‌కు బొమ్మల కు అంటుకుని దగ్ధమైంది.పెద్దగా మంటలు రావడంతో స్థా నికులు ఆందోళన చెందారు.ఎందుకంటే పక్కనే గ్యాస్ గొడౌన్ ఉంది..మరో వైపు రైలు వచ్చినా ప్రమా దమే.స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక శాఖ చేరుకుని మంటలు అదుపుచేశారు.

బత్తుల వర్సెస్ జక్కంపూడి

- రాజానగరంలో రసవత్తర రాజకీయం
- దూషణలతో రోడ్డెక్కిన తాజా..మాజీ ఎమ్మెల్యేలు

రాజమహేంద్రవరం/కోరుకొండ, జనవరి 21(ఆంధ్రజ్యోతి) : రాజానగరంలో తాజా.. మాజీ ఎమ్మెల్యేల వార్ రచ్చకెక్కింది. నువ్వెంత అంటే నువ్వెంత అనే స్థాయి వరకూ వెళ్లారు.ఈ సంఘటన నియోజకవర్గంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వీరిద్దరూ రాజకీయ విమర్శలు మానేసి వ్యక్తిగత దూషణలతో రోడ్డెక్కడంతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.గత ఎన్నికల ముందు చాలా కాలం ఇద్దరూ వైసీపీలోనే ఉన్న సంగతి తెలిసిందే. రాజా అప్పట్లో ఎమ్మెల్యేగా ఉంటే బలరామకృష్ణ సతీమణి ఎంపీటీసీగా ఉండేవారు.ఆమెకు ఎంపీపీ పదవి ఇస్తానని రాజా మోసం చేసినట్టు బత్తుల ఆరోపించడంతో పాటు ఏకంగా జనసేనలో చేరి ఎమ్మెల్యే అయ్యారు. రాజా మాజీ అయిపోయారు. ఈ నేపథ్యంలో రాజానగరం నియోజకవర్గంలో జిల్లాలో ఎక్కడా లేనివిధంగా రాజకీయం రసవత్తరంగా నడుస్తోంది.ఫుల్‌టైం రాజకీయ నేత అయిన రాజా ఎమ్మెల్యే బత్తులను నిత్యం వెంటాడుతుండడంతో ఇద్దరి మధ్య వ్యక్తిగత దూషణలు మొదలయ్యాయి. సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు, జూదాలతో రూ.కోట్లు సంపాదించారని, ఆయనను పవన్ వెంటనే బర్తరఫ్ చేయాలని జక్కంపూడి డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం రాజాకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.దానిపై రాజా మంగళవారం తీవ్రంగా స్పందించారు.

నన్ను కెలక్కు.. నేను మంచోణ్ణి కాదు : ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



నన్ను కెలక్కు. నేను మంచోణ్ణి కాదు. ఎందుకునీ బతుకు. ఎలాగోలా రక్తం అమ్ముకుని బతుకుతున్నావు.పిల్లలుచేత దొంగ ఎగ్జామ్స్ రాయించి బతుకుతున్నావు.బతుకు.. అని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ.. మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మీద విరుచుకుపడ్డారు.ఈ మధ్య వాళ్ల పేర్ల మీద వీళ్ల పేర్ల మీద గోల్డ్ షాపు పెట్టావు. కోనసీమలో 80 ఎకరాల కొబ్బరి తోటలు కొన్నట్టు చెబుతున్నారు. గట్టిగా మందు అమ్ముకుంటున్నావు.మేం లిక్కర్ టెండర్లు పిలిచాం. జనసేన వాళ్లకు వాటాలు లేవు. మీ వైసీపీ వాళ్లకు కూడా ఆరు షాపులు వచ్చాయి. నేను వాటర్ బాటిల్ కూడా అడగలేదని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఎంపీటీసీ చేసినోడు ఎమ్మెల్యే ఏమవ్వు తాడయ్యాఅనేవాడివి. అనవసరంగా నాతో పెట్టుకోకు. నేను మంచోణ్ణి కాదు..ఎంపీటీసీ చి న్న పదవేనని కెలికావు.నీ పదవి ఊడ దొబ్బాను. నన్ను బర్తరఫ్ చేయ మంటావా పవన్ కల్యాణ్ దగ్గరకు వెళ్లగ లవా నీవు.. నన్ను బర్త రఫ్ చేయడం ఏంటి..ఓటర్లు నిన్నే బర్తరఫ్ చేశారు.మళ్లీ మళ్లీ కెలక్కు.. అన్ని వ్యాపారాలు చేసుకో.ఆరోగ్యం బాగా చూసుకో అని వ్యంగ్య బాణం సంధించడం గమనార్హం.

మీది పర్సంటేజీల బతుకు : మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



థర్డ్‌క్లాస్‌ఫెలోస్ రాజకీయాల్లోకి వస్తే ఎలా ఉంటుందో చూపించారు. మీది పర్సంటేజీల బతుకు.దోపిడీల బతుకు.భాష చూస్తే అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. నీ స్థాయికి నేను దిగజారను అని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. కోరుకొండలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణపై తీవ్ర విమర్శలు చేశారు.నీకు లాగ విజయవాడలో బాటా షోరూంలో దొంగతనం, దోపిడీ చేయలేదు. నమ్మినవాళ్లను మోసం చేసి డబ్బులు ఎత్తుకు రాలేదు.నాపై దొంగతనం కేసులు లేవు. ఉద్యోగాలు ఇప్పిస్తానని,రూ. రూ.3 లక్షల నుంచి రూ.10లక్షల వరకూ గుంజి పంగనామాలు పెట్టిన స్థాయి నాది కాదని దుయ్యబట్టారు. ఇంకా అనేక రకాలుగా ఆరోపణలు చేశారు.



ఏం చేద్దాం!

విరిగిన ఫ్యాన్ రెక్కలు తిరిగేనా..

- 7 నెలలుగా పత్తాలేని నాయకులు
- మంగళవారం కలిసిన నేతలు
- ఏడు నియోజకవర్గాల నుంచి రాక
- పార్టీ కార్యక్రమాలపై చర్చ
- మళ్లీ జనంలోకి వచ్చే యోచన
- జగన్‌ను రప్పించే ఆలోచన
- జిల్లాలో తీరని గ్రూపు తగాదాలు
- కూటమి బాట పట్టిన నాయకులు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)
ఏడు నెలల పాటు వైసీపీ నేతలంతా ఏమైపోయారో తెలియదు.. కూటమి ప్రభుత్వం ఎన్నికైన తరువాత ఒక్కసారిగా కనుమరుగయ్యారు.. ఐదేళ్లు మీడియాలో హల్‌చల్ చేసిన నాయకులు ఓటమి పాలైన తరువాత కనిపించడమే మానేశారు..దీంతో ఆ నేతలంతా ఏమైపోయారనే చర్చ నడిచింది.ఇది గమనించిన అధినాయకుడు జగన్.. ఆందోళనలకు పిలుపునిచ్చారు.ఆ కార్యక్రమాలకు నాయకులు అడపా దడపా హాజరయ్యారు.ఇదిలా ఉండగా మంగళవారం రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరులోని నియోజకవర్గ కార్యాలయంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ సమక్షంలో మాజీ మంత్రి తానేటి వనిత, మాజీ ఎంపీ మార్గాని భరత్, మాజీ ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, డా. సూర్యనారాయణరెడ్డి, తలారి వెంకట్రావు, శ్రీనివాసనాయుడు,ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలైన డా.గూడూరి శ్రీనివాస్ సమావేశం అయ్యారు. ఈ సమావేశం అంశం ఆ నోటా ఈ నోటా పొక్కడంతో ఇంతకాలం తరువాత అంతా ఒక్కచోట చేరడం తీవ్ర చర్చనీయాంశమైంది.

కూటమి వైపే చూపు..

జిల్లాలో చాలా మంది వైసీపీ నేతలు కూటమిలో చేరిపోయారు.కొందరు సైలెంట్‌టైపోయారు. స్వయంగా జగన్ పిలిచినా చాలా మంది ముఖం చాటేస్తున్నారు. రెండు నెలల కిందట ప్రముఖ పారిశ్రామికవేత్త,గత ప్రభుత్వ సలహాదారుగా వ్యవహరించిన ఎస్.రాజీవ్‌కృష్ణ టీడీపీలో చేరారు.నిడదవోలు,కొవ్వూరు మునిసిపల్ చైర్మన్లు కూటమి నేతలతో టచ్‌లో ఉన్నారు. ఆయా నియోజకవర్గ వైసీపీ నాయకులతో అంటీ ముట్టనట్టుగానే ఉంటున్నారు. ఇక అనపర్తి, రాజానగరం, గోపాలపురం నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి వైసీపీలో వివిధ స్థాయిల్లో పనిచేసిన నేతలు తెలుగుదేశం, జనసేన, బీజేపీల్లో చేరడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు.కానీ ఆయా ప్రాంతాల్లో స్థానికంగా నెలకొన్న రాజకీయాల వల్ల కూటమి నేతలే అంగీకరించని పరిస్థితి ఏర్పడింది. స్థానిక ఎన్నికలు వచ్చేలోపు వైసీపీ మొత్తం ఖాళీ అయిపో తుందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెమ్మదిగా నెరవేరుస్తోంది. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్లు, రూ.4 వేల పించన్, మూడు ఉచిత సిలిండర్లు వంటి పథకాలు ఇప్పటికే అమలవుతున్నాయి. ఉచిత ఇసుక అమల్లోకి వచ్చింది. అమ్మకు వందనం, మహిళలకు ఉచిత ప్రయాణం వంటి వాటిపై కూడా స్పష్టత ఇచ్చింది. మరో పక్క జిల్లాలో కూటమికి ఆదరణ పెరుగుతోంది.


రాజమహేంద్రవరం రూరల్‌లో సమావేశమైన వైసీపీ నాయకులు చెల్లుబోయిన వేణు, భరత్, రాజా, వనిత, తలారి వెంకట్రావు, సత్తి సూర్య నారాయణరెడ్డి, గూడూరి, జీఎస్ నాయుడు

మనుగడకు ప్రయత్నాలు

జిల్లాలోని వైసీపీ నేతలు తమ మనుగడకు ప్రయత్నాలు ఆరంభించారు. కూటమి ప్రభుత్వం,నేతలపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారు.ఒకట్రెండు నెలల్లో తమ అధినేత జగన్‌ను జిల్లాలో తిప్పితే ఎలా ఉంటుందో అని.. దానికి జనసమీకరణ చేయగలమా లేదా అనే ఆలోచనలో పడ్డారు. తొలుత ఐక్యంగా ఉన్నట్టు కనిపించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఇప్పటికీ మాజీ ఎంపీ మార్గాని భరత్, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది.గత ఎన్నికల్లో కూడా వారి పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది. ఈ నేపథ్యంలో రెక్కలు ఊడిన ఫ్యాన్ మళ్లీ తిరిగేనా అనేది ప్రశ్నార్థకంగా మారింది. అనేక కేసుల్లో ఇరుక్కుని ఉన్న జగన్ పరిస్థితి ముందు ముందు ఎలా ఉంటుందో అనేది కూడా పార్టీ నేతలను వేధిస్తున్న ప్రశ్న. దీంతో చాలా మంది పార్టీ కండువా వేసుకుని ముందుకు వచ్చే ధైర్యమూ చేయడంలేదు.గతంలో వైసీపీ ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా టీడీపీ కేడర్ చెదరలేదు.ఎందుకంటే టీడీపీకి గ్రామ స్థాయి నుంచి కమిటీలు ఉన్నాయి.వైసీపీకి ఆ విధానమే లేదు.వలంటీర్ల మీదే పార్టీ నడిచింది. అదే ఇప్పుడు మాజీలు ఏం చేయలేని పరిస్థితికి తెచ్చినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.



నిర్కాగా మారిన సీటీఆర్ఐ

సీటీఆర్‌ఐను ఎన్ఆర్‌సీపీ రూపొందించారు..గత 75 ఏళ్లుగా పొగాకు రైతుల ఆర్థిక జీవన స్థితి గతులను మెరుగు పరచడానికి సీటీఆర్‌ఐ విశేషంగా కృషి చేసింది. మారిన పరిస్థితుల దృష్ట్యా ఈ సంస్థ పరిధిని పెంచుతూ పొగాకుతో పాటు అదనంగా పసుపు, మిరప, ఆముదం, అశ్వగంధ పంటలను చేర్చారు. ఈ మేరకు రాజమహేంద్రవరంలోని సీటీఆర్‌ఐలో మంగళవారం జరిగిన ఐసీఏఆర్-ఎన్ఆర్‌సీపీ అవతరణ వేడుకలు జరిగాయి. సీటీఆర్‌ఐ ఆవరణలో ఐదు రకాల ఉత్పత్తులతో వేసిన ముగ్గు ఆకట్టు కుంది. విలువ ఆధారిత వ్యవసాయోత్పత్తులను పెంచడమే లక్ష్యంగా ఈ మార్పు చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ హాజరయ్యారు. నిర్కా డైరెక్టర్ శేషమాధవ్, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

- వివరాలు 3లో

నేటి నుంచి జేఈఈ మెయిన్స్

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : జేఈఈ మెయిన్స్ పరీక్షలు ఈ నెల 22 నుంచి 30వ తేదీ వరకూ జరుగుతాయని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జేఈఈ మెయిన్స్ -2025 పరీక్షల నిర్వహణపై సమన్వయశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. లూథర్‌గిరిలోని రాజీవ్‌గాంధీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ కేంద్రంగా ఈనెల 22, 23, 24, 28, 29, 30 తేదీల్లో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రంలో ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, వస్తువులను అనుమతించడం జరగదన్నారు. పరీక్షా కేంద్రం ఆవరణలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు.సమావేశంలో జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి టి.శ్రీనివాసరావు, సిటీ కోఆర్డినేటర్ రాజేంద్రనాథ్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాత్రి గస్తీని బలోపేతం చేద్దాం

క్రైం రివ్యూలో ఎస్పీ నరసింహ కిశోర్

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : ప్రాపర్టీ కేసుల నియంత్రణలో ప్రత్యేక చొరవచూపాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ డి.నరసింహకిశోర్ ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన నెలవారీ క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. విజిబుల్ పోలీసింగ్, రాత్రి గస్తీని మరింత బలోపేతం చేసి ఎన్ ఫోర్స్‌మెంట్ వర్క్ పెంచాలని సూచించారు. చోరీలను అరికట్టాలన్నారు. పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా ప్రతి ఒక్క రూ విధులు నిర్వర్తించాలన్నారు.ప్రజలతో చాలా మర్యాదగా వ్యవహరించాలన్నారు. మిస్సింగ్, పోక్సో, ఎస్టీ ఎస్టీ కేసులపై ఆరా తీశా రు. ఎప్పటికప్పుడు నేరస్తుల వివరాలు కచ్చితంగా అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. బహిరంగ మద్యపానం, డ్రంకెన్ డ్రైవ్‌పై ముమ్మరం గా తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.సారా,గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి దాడులు చేయాలన్నారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి ఆయా ప్రాంతాలలోని ప్రజల నుంచి సమాచారం తీసుకుని దాడులు నిర్వ హించాలని ఆదేశించారు. రోడ్డుప్రమాదాలు నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నా రు.సమీక్షలో అడిషనల్ ఎస్పీ అల్లూరి వెంకట సుబ్బరాజు, ఏఎస్పీ క్రైమ్స్ ఎల్.అర్జున్, ఏఆర్ ఏఎస్పీ ఎల్.చెంచిరెడ్డి, ఎస్బీ డీఎస్పీ బి.రామకృష్ణ, సీఐలు ఏ.శ్రీనివాసరావు, పవన్ కుమార్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

పోలీసుల అవగాహన ర్యాలీ

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 21(ఆంధ్రజ్యోతి): ప్రతి వాహనదారుడు రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ డి నరసింహకిశోర్ సూచించారు.జాతీయ రహదారి భద్రత మాసోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి జేఎన్ రోడ్డు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. బైక్ నడిపేవారు హెల్మెట్, కారు నడిపేవారు సీటు బెల్ట్ తప్పక పెట్టుకోవాలని, త్రిబుల్ రైడిం గ్ చేయడం, రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం,ఆటోల్లో మితిమీరి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు.నిబంధనలు పాటించి సు రక్షిత ప్రయాణం చేయాలని సూచించారు.


అవగాహన ర్యాలీ చేస్తున్న ఎస్పీ నరసింహ కిశోర్, అధికారులు



మారదాం.. నిబంధనలు పాటిద్దాం..

ఆటోలకు రోడ్డు భద్రత అవగాహన పోస్టర్లు

రాజమహేంద్రవరం అర్బన్,జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : మార దాం..నిబంధనలు పాటిద్దాం అంటూ జిల్లా రవాణా అధికారి పిలు పునిచ్చారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం రాజమహేంద్రవరం వీవీ నరసింహరావు పార్కు ప్రాంతంలో ఆటోలు తదితర వాహనాలకు పోస్టర్లు అతికించారు.ఈ కార్యక్రమంలో డీటీవో ఆర్.సురేష్ ,ఎంవీఐలు సీహెచ్ సంపత్‌కుమార్, ఎం.రవికుమార్, జి.రాంనారాయణ్, ఎంవీఐలు కె.చైతన్య సుమ, సాయికుమార్ పాల్గొన్నారు.


ఎస్పీకి మొక్కలు అందజేస్తున్న డీఎస్పీలు

డీఎస్పీల బాధ్యతల స్వీకరణ

రాజమహేంద్రవరం సిటీ/కోరుకొండ, జనవరి 21(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని ఈస్ట్, నార్త్ జోన్ల పరిధిలలో నూతన డీఎస్పీలు బాధ్యతలు స్వీకరించారు. కొత్తగా శిక్షణ పూర్తి చేసుకున్న బి.విద్య ఈస్ట్‌జోన్ డీఎస్పీగా, వై.శ్రీకాంత్‌ను నార్త్ జోన్ డీఎస్పీలుగా ప్రభుత్వం నియమించింది.ఈ మేరకు మంగళవారం బాధ్యతలు స్వీకరించి జిల్లా ఎస్పీ డి నరసింహకిశోర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. వారికి ఎస్పీ అభినందనలు తెలిపారు. కోరుకొండలో గుంటూరు జిల్లా తాటికొండకు చెందిన శ్రీకాంత్ డీఎస్పీగా తొలి ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు సహకారశాఖలో సబ్ రిజిస్ట్రార్‌గా రెవెన్యూ డిపార్టుమెంట్‌లో పనిచేశారు. డీఎస్పీగా ఎంపికైన తరువాత కడప జిల్లా జమ్ములమడుగులో ట్రైనింగ్ తీసుకున్నారు. గతంలో కోరుకొండ డీఎస్పీగా పనిచేసిన కె.శ్రీనివాసులు అడిషనల్ డీఎస్పీగా పదోన్నతి పొందడంతో ఆ స్థానంలో కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ ఇన్‌చార్జ్ డీఎస్పీగా కొనసాగారు.

తల్లిదండ్రులు దూరమయ్యారని..
యువకుడి ఆత్మహత్య
7

ఆసుపత్రికి వెళ్తుంటే..
ఆయువు పోయింది!

ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బలోపేతమే లక్ష్యం 7







కలసి రాని 'సీజన్'

- సీజనల్ చామంతులకు గడ్డుకాలం
- పండుగలొచ్చినా అమ్మకాలు డల్

కడియం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ప్రతిఏటా క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి వేడుకల్లో సందడి చేసే సీజనల్ పుష్పాలు ఈ ఏడాది అమ్మకాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. పండుగలు వచ్చి వెళ్లిపోయినా, కొనుగోలుదారులు రాక ఈ రంగురంగుల సీజనల్ మొక్కలు అన్ని నర్సరీల్లోనే ఉండిపోయాయి. ఈ పండుగల్లో అలంకరణకు ఈ మొక్కలను అధికంగా వినియోగిస్తారు. అందుకే ప్రతీ ఏటా పెద్దఎత్తున నర్సరీ రైతులు ఈ మొక్కలను ఉత్పత్తి చేసి అమ్మకాలకు సిద్ధం చేస్తారు. ఈ ఏడాది తుఫాన్ వంటి ప్రకృతి వైపరీత్యాలు లేకపోవడం వల్ల మొక్కలు పూర్తిస్థాయిలో వికసించాయి. కానీ అమ్మకాలు లేకపోవడంతో నర్సరీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం మంచు కురిసే శీతాకాల సమయంలో మాత్రమే ఈ సీజనల్ పుష్పాలు వికసించి ఫిబ్రవరి మాసం ఎండ చుర్రుమనగానే వాడిపోతాయి. అందుకనే వీటిని సంక్రాంతి నాటికి అమ్మకాలు పూర్తిచేస్తారు. అయితే అమ్మకాలు లేకపోవడంతో నర్సరీల్లో ఈ మొక్కలు ఉండిపోయాయి. సందర్శకులను అలరిస్తున్నా.. ఈ మొక్కలు రైతులకు మాత్రం విక్రయాలు సాగడం లేదు. కడియం మండలం వ్యాప్తంగా వందలాది ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ నర్సరీల నుంచి కొనుగోలుదారులు ప్రతిఏటా పెద్దఎత్తున సీజనల్ మొక్కలు కొనుగోలు చేసి తీసుకెళుతుంటారు. ఈ ఏడాది అమ్మకాలు అంతంతమాత్రంగా ఉండడంతో రైతులు ధరలు కూడా తగ్గించారు. సైజును బట్టి మొక్క ఒక్కింటికి రూ.100 నుంచి 150కు విక్రయించే ఈ మొక్కలను 50 నుంచి 100 వరకు అమ్మకాలు చేస్తున్నారు.

నల్ల మిర్చి.. బ్లాక్ చిల్లీ..

కడియం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): కడియం మండలం బుర్రిలంక గ్రామంలో పేపరు ఏజెంట్ మలసాని గోవిందరాజులు ఇంటి ఆవరణలో బ్లాక్‌చిల్లీ అందర్నీ అబ్బురపరుస్తోంది. ప్రకాశం జిల్లాకు చెందిన తన స్నేహితుడు తనకు ఈ మొక్కను ఇచ్చాడని, ఇంటి ఆవరణలో ఉన్న మొక్కలతోపాటు వీటిని కుండీల్లో వేసి పెంచుతున్నానని, చెట్టుకు 35 నుంచి 40 కాయలు కాస్తోందని గోవిందరాజులు తెలిపారు. ఈ కాయలు కూరకు కోయడం లేదని, అందంగా ఉండడంతో కుండీల్లో పెంచుతున్నానని తెలిపారు.





కాకినాడ రామారావుపేటలోని అన్నా క్యాంటీన్.. క్యాంటీన్‌లో భోజనాలు చేస్తున్న దృశ్యం

ఎలా ఉందో చెప్పండి..

క్యూఆర్ కోడ్‌లో..

- అన్నా క్యాంటీన్లలో ఆహార నాణ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రజాభిప్రాయ సేకరణ
- నిర్వాహకులపై పలు ఫిర్యాదులు అందుతున్నట్టు సమాచారం

కార్పొరేషన్(కాకినాడ), జనవరి 21(ఆంధ్రజ్యోతి): అన్న క్యాంటీన్లలో ఆహార పదార్థాల నాణ్యత, పరిసరాల పరిశుభ్రత, క్యాంటీన్ల నిర్వహణ తీరుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయాలను సేకరిస్తోంది. ఇందుకోసం ఆయా క్యాంటీన్ల వద్ద క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి భోజనం చేయడానికి వచ్చే వారి అభిప్రాయాలను కోరుతోంది. పట్టణ ప్రాంతాల్లో నిరుపేద కార్మికులు, దినసరి కూలీల ఆకలి తీర్చేం దుకు కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇక్కడ పూటకి ఐదు రూపాయలకే ఉదయం అల్పా హారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం పెడుతున్నారు. భోజన సరఫరా బాధ్యతను స్వచ్ఛంద సంస్థకు అప్పగించారు. అయితే అల్పాహారం, భోజనం నాణ్యతపై ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించాలని ప్రభుత్వం భావించింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని నిర్ణయించింది. డిజిటల్ లావాదేవీల తరహాలో క్యూఆర్ కోడ్‌ను అమలుల్లోకి తెచ్చింది. కాకినాడ జిల్లాలో మొత్తం 25 అన్న క్యాంటీన్లు ఉన్నాయి. కాకినాడలో వివేకానంద పార్కు, సంతచెరువు, డెయిరీఫారం సెంటర్, జగన్నాథపురం, సర్పవరం, రమణయ్యపేట మార్కెట్ అన్నక్యాంటీన్ల వద్ద లోపల, బయట గోడలపై క్యూఆర్ కోడ్‌లు ఏర్పాటుచేశారు. భోజనం చేయడానికి వచ్చినవారు తమ చేతిలో ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా ఈక్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయవచ్చు. క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే ఈ క్యాంటీన్‌ను సకాలంలో తెరుస్తున్నారా, ఆహార పదార్థాలు నాణ్యతగా ఉంటున్నాయా, పరిశుభ్రతను పాటిస్తున్నారా అని మూడు ప్రశ్నలు వస్తాయి. అవును, లేదు అని ఆప్షన్ ఉన్నచోట ఏదో ఒకదానిపై క్లిక్ చేస్తే సరిపోతుంది. అయితే ఎక్కువ శాతం అన్నక్యాంటీన్‌కి వచ్చే వారికి పెద్దగా ఆండ్రాయిడ్ మొబైల్స్ లేకపోవడంతో అన్నక్యాంటీన్‌కి వస్తున్న కొద్దిమంది విద్యార్థులు మాత్రమే ఈ క్యూఆర్ కోడ్ సదుపాయాన్ని ఉపయోగించుకుని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారు. ఆహార పదార్థాల వరకు ఎటువంటి ఫిర్యాదులు లేకపోయినా నిర్వాహకుల తీరుపై ఫిర్యాదులు అందుతున్నట్టు తెలుస్తోంది. కాకి నాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ క్యాంటీన్లలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం క్యూఆర్ కోడ్ ఏర్పాటుచేసిందని చెప్పారు.



క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తున్న దృశ్యం



విద్యార్థిని సంపర్తి పూజితను అభినందిస్తున్న స్కూల్ కమిటీ సభ్యులు

అండర్ 19 నేషనల్ మీట్‌కి ఎంపికైన సీజీటీఎం విద్యార్థిని పూజిత

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 21(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం సీజీటీఎం ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న సంపర్తి పూజిత జాతీయస్థాయి అండర్-19 స్పోర్ట్స్ మీట్‌కు ఎంపికైంది. ఈ మేరకు మంగళవారం స్కూల్ ప్రాంగణంలో పూజితను సీజీటీఎం పాఠశాల అధ్యక్షుడు ఆర్ఎస్ఎన్ మూర్తి అభినందించి ప్రోత్సాహక పారితోషికం అం దించారు. పూజిత అండర్-15 క్రికెట్ నుంచి అండర్-19 వరకు అనేక పతకాలను సాధించింది. ఇప్పుడు జాతీయస్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో సెక్రటరీ చింతల కృష్ణాజీ, జాయింట్ సెక్రటరీ నేమాని రాజశేఖర్, కోశాధికారి నందివాడ చంద్రశేఖర్, సీహెచ్ నారాయణ, సూపరింటెండెంట్ ఎం.వెంకట్రాజు, ప్రధానోపాధ్యాయురాలు లిడియాగ్రేస్ అభినందించారు.

ఆధ్యాత్మికతత్వంతో మానసిక ప్రశాంతత

మైసూరు దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామీజీ

పిఠాపురం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మికతత్వంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని మైసూరు దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. పిఠాపురం పట్టణంలోని అనఘా దత్తక్షేత్రంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన మంగళవారం జరిగిన పూజల్లో స్వామితోపాటు ఉత్తరాధికారి దత్త విజయానంద తీర్థ స్వామి పాల్గొన్నారు. ఉదయం కలశ పూజ, వేద పారాయణ, గోపూజ, శ్రీ చక్రార్చన, రుద్రయాగం, కార్యసిద్ధి ఆంజనేయస్వామికి మన్యుసూక్త హోమం, సాయంత్రం ప్రదోషకాల పూజ, శ్రీదత్త డోలోత్సవం నిర్వహించారు. గణపతి సచ్చిదానంద స్వామీజీ నిర్వహించిన పాదగయ రాగ సాగర కచేరీ భక్తతన్మయత్వంలో ముంచెత్తింది. రాత్రి భక్తులనుద్దేశించి స్వామీజీ అనుగ్రహభాషణ చేస్తూ నిత్య జీవితంలో ఆధ్యాత్మికత కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.



దత్తాత్రేయస్వామికి పూజలు నిర్వహిస్తున్న ఉత్తరాధికారి దత్త విజయానంద తీర్థ స్వామి... పిఠాపురం అనఘా దత్తక్షేత్రంలో భక్తులతో మాట్లాడుతున్న మైసూరు దత్తపీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామీజీ





రంపచోడవరం ఏరియా ఆసుపత్రి వైద్యులకు సూచనలిస్తున్న డాక్టర్ శంకరరావు, డాక్టర్ రియాజ్

మన్యంలో 'ముస్కాన్' బృందం పర్యటన

రంపచోడవరం ఏరియా ఆసుపత్రి సందర్శన... బాలలకు అందుతున్న ఆరోగ్య సేవలపై ఆరా

రంపచోడవరం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతారామరాజు జిల్లాలో బాలల ఆరోగ్యం, వారికి అందుతున్న ఆరోగ్య సేవలను పరిశీలించేందుకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉన్న 'ముస్కాన్' బృందం మంగళవారం ప ర్యటించింది. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో చంటి పిల్లలు, బాలల ఆరోగ్య సేవల విభాగాన్ని బృందం ప్రతినిధులు డాక్టర్ గోపాల్ శంకరరావు, డాక్టర్ రియాజ్ పరిశీలించారు. పుట్టిన శిశువుల నుంచి 12 ఏళ్ల వరకు దేశవ్యాప్తంగా ఉన్న బాలల ఆరోగ్యం, వైద్య సేవల కోసం కేంద్రం ముస్కాన్ ద్వారా మెరుగైన వైద్య, ఆరోగ్య వనరులను కల్పిస్తోంది. ఆయా ఆసుపత్రుల స్థాయిని బట్టి ఆయా ఆరోగ్య కేంద్రాల్లో అందాల్సిన సేవలు, ఉండాల్సిన వైద్యులు, వనరులను ఇప్పటికే నిర్దేశించారు. ఆ మేరకు ఆయా ఆరోగ్య కేంద్రాల్లో సేవలు కచ్చితంగా అందుతున్నాయో లేదో అన్న అంశాన్ని ఈ బృందం పరిశీలిస్తోంది. గుర్తించిన సానుకూల, ప్రతికూల అంశాల మేరకు తదనంతర సదుపాయాలు, చర్యలు కేంద్రం నుంచే అందుతాయి. ముఖ్యంగా శిశు మరణాలను తగ్గించడం, ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడడం, అన్ని అత్యవసర సేవలను బాలల కోసం సిద్ధంగా ఉంచడం వంటి కీలక అంశాలను ఈ బృందం గమనిస్తోంది. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో అందుతున్న శిశు ఆరోగ్య సేవలు, అందుబాటులో ఉన్న విభాగాలను నిశితంగా పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సేవలు, వనరులపై బృందం ప్రతినిధులు ఆరా తీశారు. రంపచోడవరం మన్యంలో ఉన్న పరిస్థితులను రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ వివరించారు. తొలుత ప్రతినిధులను ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. ఏజెన్సీ వైద్య ఆరోగ్యాధికారులు, ఆసుపత్రి వైద్యాధికారులు, ఆసుపత్రి కమిటీ సభ్యుడు చోటు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీషదేవి





శాంతి ఆశ్రమంలో మాట్లాడుతున్న మాతా జ్ఞానేశ్వరీ దేవి, ప్రణవ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న పద్మనాభానంద సరస్వతి

ఓంకార స్వామి బోధనలు ఆచరణదాయకం

రుషికేష్ పీఠాధిపతి పద్మనాభానంద సరస్వతి

ప్రత్తిపాడు, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం తోటపల్లిలోని శాంతి ఆశ్రమంలో వ్యవస్థాపకుడు ఓంకార స్వామి 131వ జయంతి వేడుకలు మంగళవారం నిరాడంబరంగా జరిగాయి. ప్రణవ పతాకాన్ని హిమాలయాలకు చెందిన రుషికేష్ పీఠాధిపతి పద్మనాభానంద సరస్వతి ఆవిష్కరించారు. ఓంకార మందిరంలో శాంతి ఆశ్రమ పీఠాధిపతి మాతా జ్ఞానేశ్వరీదేవి జ్యోతిప్రజ్వలన చేసి ఓంకార స్వామికి పూజలు నిర్వహించారు. జ్ఞాన మందిరంలో జరిగిన సమావేశంలో పద్మనాభానంద సరస్వతి మాట్లాడుతూ ఓంకార స్వామి ప్రపంచ శాంతికి కృషి చేశారని, ఆయన బోధనలు సర్వమానవాళికి ఆచరణదాయకమని చెప్పారు. 150 ఎకరాల విస్తీర్ణంలో శాంతి ఆశ్రమాన్ని ఏర్పాటుచేసి సర్వమత ప్రార్థనలకు కట్టడాలు నిర్మించారన్నారు. ప్రణవానంద మాతాజీ, భక్తులు పాల్గొన్నారు.

సత్యదేవుని సన్నిధిలో భజనలకు

అవకాశం కల్పించండి

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడుని కలిసిన భజన కళాకారులు

ప్రత్తిపాడు, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): రత్నగిరిపై సత్యదేవుని సన్నిధిలో భజనల ఏర్పాటుకు దేవదాయ శాఖ అధికారులతో మాట్లాడతానని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు హామీ ఇచ్చారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరానికి చెందిన జిల్లా భజన మండలి అధ్యక్షుడు సానా నూకరాజునాయుడు, చిత్రాడ ఆశ్రమానికి చెందిన విశ్వానంద భారతీస్వామి ఆధ్వర్యంలో భజన బృందాలు తుని మండలం తేటగుంటలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం యనమలను కలిశారు. ఇప్పటికే టీటీడీ దేవస్థానం పాలకమండలి అనుమతితో కళాకారులు నిత్యం భజనలు చేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తిరుమలలో మాదిరిగానే అన్నవరం సత్యదేవుని సన్నిధిలో భజనలు చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని యనమల చెప్పారు. కార్యక్రమంలో భజన కళాకారులు పైలా అప్పలనాయుడు, సూర్యనారాయణ, అద్దేపల్లి రాజా, సిద్దా పెద్దిరాజు, గంట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



తేటగుంటలో యనమలను కలిసిన విశ్వానంద భారతీస్వామి, నూకరాజునాయుడు, కళాకారులు



ధర్మవరంలో కబడ్డీ పోటీలో తలపడుతున్న ఇరు జట్ల క్రీడాకారులు

ఉత్సాహంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

ప్రత్తిపాడు, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మవరంలో సంక్రాంతి సంబరాలు ముగింపులో భాగంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు జరుగుతున్నాయి. 36 బృందాలు ఉత్సాహంగా పాల్గొంటున్నాయి. తొలిరోజైన సోమవారం 14 జట్లు తలపడగా 7 జట్లు విజేతలుగా నిలిచాయి. రెండో రోజైన మంగళవారం మరో 7 జట్లు తలపడ్డాయి. ఎంఎంఆర్ ట్రస్టు అధినేత మురళీరాజు, పెద్దలు ముదునూరి సీతారామరాజు, జువ్వల బాబులు, నానిపల్లి చంటి, ఉప సర్పంచ్ బొల్లు చిట్టిబాబు, కోలా తాతబాబు, జువ్వల దొరబాబు, బొల్లు నాగేశ్వరరావు, చేకూరి రాంబాబు, దెందుకూరి హరి తిలకించారు.



వేటూరి సాహితీ పురస్కారానికి సుద్దాల అశోక్‌తేజ ఎంపిక

29న తునిలో ప్రదానం

తుని రూరల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): తెలుగు సినిమా పాటల రచయిత, తెలుగు సాహిత్యకారుడు, రెండువేలకు పైగా సినిమాల్లో మూడువేలపైచిలుకు పాటలు రాసిన సుద్దాల అశోక్ తేజకు వేటూరి చతుర్దశ (14వ) సాహితీ పురస్కారం అందజేయనున్నట్టు వేటూరి సాహితీ పీఠం వ్యవస్థాపక కార్యదర్శి కేఆర్‌జే శర్మ, శ్రీప్రకాష్ ఎడ్యుకేషనల్, కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు సీహెచ్ విజయ్‌ప్రకాష్ తెలిపారు. ఈ నెల 29న వేటూరి జయంతి సందర్భంగా తుని చిట్టూరి మెట్రోలో జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారం అందజేస్తామన్నారు. ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ దర్శకుడు శేఖర్ కమ్ముల హాజరవుతారన్నారు. వేటూరి సాహితీ పీఠానికి శాశ్వత గౌరవాధ్యక్షుడిగా ప్రముఖ సినీ నటుడు తనికెళ్ల భరణి, వ్యవస్థాపక అధ్యక్షుడిగా చక్కా సూర్యనారాయణ, అధ్యక్షుడిగా సీహెచ్ వీకే నరసింహారావు వ్యవహరిస్తున్నారు.

కూనవరంలో రేపు 'పోలవరం' గ్రామ సభ

కూనవరం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): కూనవరంలో గురువారం పోలవరం గ్రామ సభ నిర్వహిస్తున్నట్టు పోలవరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇళ్లు కోల్పోతున్న వారందరికీ ఇప్పటికే నోటీసులు జారీ చేశామన్నారు. గ్రామసభకు వచ్చేవారు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, కరెంటు బిల్లు, ఇంటి పన్ను తేవాలన్నారు. ఇంటి పన్ను తప్పనిసరిగా ఒరిజినల్ అయి ఉండాలన్నారు. ఇంటి యజమాని పాస్‌పోర్టు ఫొటో తీసుకురావాలన్నారు.

ఆసుపత్రికి వెళ్తుంటే.. ఆయువు పోయింది!

- గోడిలంక వద్ద రోడ్డు ప్రమాదం
- ఐదేళ్ల బాలుడి దుర్మరణం
- తల్లిదండ్రులకు తీవ్ర గాయాలు





సందీప్ మృతదేహం వద్ద పోలీసులు, నాయకులు, సందీప్ (ఫైల్ ఫొటో)

అల్లవరం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడిలంక వద్ద ఆర్అండ్‌బీ రోడ్డులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదేళ్ల బాలుడు మృతిచెందగా తల్లిదండ్రులు తీవ్రంగా గాయపడ్డారు. అల్లవరం మండలం గోడిబాడవకు చెందిన సిర్రా దుర్గాప్రసాద్, శిరీష దంపతులు తమ కుమారుడు సందీప్ (5)కు రెండు రోజులుగా ఆరోగ్యం సరిగా లేకపోవడంతో వారు ముగ్గురు మోటారు సైకిల్‌పై అమలాపురం ఆసుపత్రికి బయలుదేరారు. గోడిలంక శ్మశానవాటిక వద్దకు వచ్చేసరికి ఒక కుక్క వేగంగా అడ్డురావడంతో అదుపు తప్పి మోటారు సైకిల్‌పై నుంచి వారు కింద పడిపోయారు. తీవ్రంగా గాయపడ్డ వారిని అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి హుటాహుటీన తరలించారు. బాలుడు సందీప్ తలకు తీవ్ర గాయమై అప్పటికే మృతిచెందినట్టు కిమ్స్ వైద్యులు ధ్రువీకరించారు. కుమారుడి మృతదేహంపై పడి తల్లిదండ్రులు శిరీష-దుర్గాప్రసాద్‌లు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ప్రమాద సంఘటనపై కేసు నమోదు చేసి అల్లవరం ఎస్ఐ జి.హరీష్‌కుమార్ దర్యాప్తు చేస్తున్నారు. రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబురాజు, తోట నరసింహారావులు ఆసుపత్రిలో సందీప్ మృతదేహం వద్ద ప్రగాఢ సంతాపం తెలిపారు. రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులు గాయపడి వారి కుమారుడు మృతి చెందడం పట్ల ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

తల్లిదండ్రులు దూరమయ్యారనే బెంగతో...

అనపర్తిలో యువకుడి ఆత్మహత్య



రవితేజ మృతదేహం

అనపర్తి, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): అనపర్తి మార్కెండేయపురానికి చెందిన మంతిన రవితేజ(26) మంగళవారం తన ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అనపర్తి అడిషనల్ ఎస్ఐ దుర్గాప్రసాద్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రవితేజ తల్లి 2021లో ఆత్మహత్యకు పాల్పడింది. దీనిపై అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేశారు. తరువాత క్రమంలో రవితేజ తండ్రి కూడా అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో అవివాహితులైన రవితేజ, అతడి సోదరుడు అచ్యుత్‌లు విడివిడిగా నివాసం ఉంటున్నారు. ఇటీవల తల్లి మరణం కేసులో సోదరులిద్దరూ కోర్టుకు సాక్ష్యం చెప్పేందుకు వెళుతున్నారు. ఈ క్రమంలో తల్లిదండ్రులు దూరమయ్యారనే బెంగతో జీవితంపై విరక్తి చెంది మంగళవారం తాను ఉంటున్న ఇంటిలో రవితేజ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రవితేజ సోదరుడు అచ్యుత్ అన్న ఇంటికి వెళ్లి ఎంత కొట్టినా తలుపులు తెరవక పోవడంతో కిటికీలో నుంచి చూడగా ఆత్మహత్యకు పాల్పడినట్టు నిర్ధారణ కావడంతో పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అడిషనల్ ఎస్ఐ దుర్గాప్రసాద్ శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

కుమార్తెను ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని..

బాలుడిపై బ్లేడుతో తండ్రి దాడి



గాయపడిన బాలుడు

ముమ్మిడివరం, జనవరి 21(ఆంధ్రజ్యోతి): తన కుమార్తె వెంటపడి ప్రేమిస్తున్నానని వేధిస్తున్న బాలుడిపై బాలిక తండ్రి బ్లేడుతో దాడి చేసి గాయపరిచిన సంఘటన మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరంలో జరిగింది. ముమ్మిడివరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బాలుడు అదే ఆ పాఠశాలకు ఎదురుగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బాలికతో మాట్లాడుతూ వెంటాడడంతో బాలిక తండ్రి పలుసార్లు ఆ బాలుడిని మందలించాడు. అయినా ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో మంగళవారం బ్లేడుతో బాలుడిపై పలుచోట్ల దాడి చేశాడు. ఈ దాడిలో గాయపడిన బాలుడు ముమ్మిడివరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ముమ్మిడివరం సీఐ ఎం.మోహన్‌కుమార్ ఆధ్వర్యంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ జీబీ స్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలుడిపై దాడి చేసిన బాలిక తండ్రి పోలీసులకు లొంగిపోగా అతను నుంచి పోలీసులు వివరాలు సేకరిస్తున్నట్టు సమాచారం.

గోదావరిలో వ్యక్తి మృతదేహం లభ్యం



లభ్యమైన సతీష్ మృతదేహం

అల్లవరం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడితిప్ప కైలాసభూమి వద్ద వైనతేయ గోదావరిలో వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అమలాపురం రూరల్ మండలం ఎ.వేమవరం గ్రామానికి చెందిన అవివాహితుడు లింగోలు వీరవెంకటసత్యనారాయణ (సతీష్)(31) మృతదేహం అల్లవరం మండలం గోడితిప్ప వద్ద వైనతేయ నదిలో మంగళవారం లభ్యమైంది. అమలాపురంలోని జోళ్ల షాపులో పనిచేస్తున్న సతీష్ తల్లి 6నెలల క్రితం మరణించగా ఒంటరిగా ఉంటూ మానసిక ఆందోళనకు గురై జీవితంపై విరక్తితో గోదావరిలో దూకేసి ఉంటాడని అనుమానిస్తున్నారు. తన మోటారు సైకిల్‌ను గట్టు మీద పెట్టి దూకేశాడని భావిస్తున్నారు. సోమవారం రాత్రి అతడి కోసం వెతికినా జాడ లేదని, గోడితిప్ప రేవులో సతీష్ మృతదేహం మంగళవారం లభ్యమైనట్టు పోలీసులు తెలిపారు. మానసిక ఆందోళనతో పాటు ఆర్థిక సమస్యలు కూడా కారణమై ఉంటాయని భావిస్తున్నారు. రూరల్ సీఐ డి.ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో అల్లవరం ఎస్ఐ జి.హరీష్‌కుమార్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. గోడితిప్ప వీఆర్వో సమక్షంలో పంచనామా జరిపి మృతదేహాన్ని పోస్టుమార్టానికి అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం బంధువులకు అప్పగించారు.

కాంగ్రెస్ నేతలను కలిసిన పొన్నాడ



పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రితో ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ

యానాం, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): పుదుచ్చేరి కాంగ్రెస్ నేతలతో ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ సమావేశమయ్యారు. యానానికి చెందిన కాపు సంఘ అధ్యక్షుడు కాంటంశెట్టి రామూర్తి, యానాం కాంగ్రెస్ ప్రతినిధి ఆర్థాని దినేష్‌లతో కలిసి పుదుచ్చేరి వెళ్లిన పొన్నాడ సతీష్ పుదుచ్చేరి కాంగ్రెస్‌కు చెందిన లోక్‌సభ సభ్యుడు, పుదుచ్చేరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి.వైద్యలింగం, మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామి, కాంగ్రెస్‌కు చెందిన ఎమ్మెల్యే వైద్యనాధన్‌లను మర్యాపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలను అందజేసి సత్కరించారు. పలు అంశాలపై చర్చించనట్లు తెలుస్తుంది. ఈ భేటీ ప్రస్తుతం ఇటు ముమ్మిడివరం, యానాంలోను రాజకీయంగా తీవ్ర చర్చకు దారీ తీస్తుంది. రానున్న ఎన్నికల్లో యానాం నుంచి గురువు మల్లాడికి, మల్లాడి వర్గానికి వ్యతిరేకంగా పొన్నాడ పోటీ చేస్తారని సోషల్ మీడియాలో వార్త హల్‌చల్ చేస్తుంది.

బాలిక మిస్సింగ్‌పై పోక్సో కేసు నమోదు

కె.గంగవరం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): పామర్రు గ్రామానికి చెందిన మైనర్ బాలిక అపహరణపై పోక్సో కేసు నమోదు చేసినట్లు పామర్రు ఇన్‌చార్జి ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. పామర్రు గ్రామానికి చెందిన 15ఏళ్ల బాలిక ఈనెల 19న ఇంటి దగ్గర నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. దీనిపై బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాలిక ఆచూకీ నేటికి తెలియకపోవడంతో అపహరణగా పోక్సో కేసు నమోదు చేసి రామచంద్రపురం సీఐ వెంకటనారాయణ పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

29న చొల్లంగి తీర్థాన్ని విజయవంతం చేయాలి

కరప, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఈనెల 29వ తేదీన జరిగే చొల్లంగి అమావాస్య తీర్థాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో మట్టపర్తి అనుపమ సూచించారు. కరప మండలపరిషత్ కార్యాలయంలో మంగళవారం రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, ట్రాఫిక్, ఎండోమెంట్, ఆర్‌డబ్ల్యూఎస్, వైద్యఆరోగ్యశాఖల అధికారులతో ఏర్పాట్లపై ఆమె సమీక్షాసమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతో పేర్గాంచిన చొల్లంగి తీర్థానికి వేలాది మంది భక్తులు రానున్న దృష్ట్యా అందుకు తగ్గ ఏర్పాటుచేయాలన్నారు. ఉప్పలంక శివారు మొండిలో బాలత్రిపురసుందరి సమేత సంగమేశ్వరస్వామి, చొల్లంగిలోని సీతారామస్వామి, ఆంజనేయస్వామివార్ల ఆలయాలకు అన్ని రకాల హంగులు కల్పించాలన్నారు. సముద్ర స్నానాలాచరించే స్నానఘట్టాలు, పరిసరాలను శుభ్రంచేయాలన్నారు. భక్తులకు తాగునీటి సదుపాయం, వైద్యఆరోగ్యశిబిరం ఏర్పాటుచేయాలన్నారు. ఆలయ పరిసరాలు, చుట్టుపక్కల పారిశుధ్య పనులు నిర్వహించాలన్నారు. అప్పన్నెద్దులను మధ్యాహ్నం నుంచి స్నానఘట్టాల వద్దకు అనుమతించాలని సూచించారు. యానాం జాతీయరహదారిని చేర్చి ఈ తీర్థం జరగనున్న దృష్ట్యా రెండురోజుల ముందు నుంచి ట్రాఫిక్‌ను మరలించాల న్నారు. దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్, ఎంఎస్ ఎన్ చారిటీస్ కార్యనిర్వాహణాధికారిణి కె.విజయలక్ష్మి, తహశీల్దార్ నందిపాటి సత్యనారాయణ, ఎస్ఐ తోట సునీత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ వి.వర్ధన్, ఏవో బీఎల్ నరసింహరావు, ఈవోపీఆర్డీ ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

19 కిలోల గంజాయితో వ్యక్తి అరెస్ట్

ప్రత్తిపాడు, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రాచపల్లి అడ్డురోడ్డు వద్ద మంగళవారం ప్రత్తిపాడు ఎక్సైజ్ సీఐ పి.శివప్రసాద్, సిబ్బంది 19.265 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్ట్ చేశారు. శంఖవరం మండలం సిద్దువారిపాలెనికి చెందిన తరుం వెంకటేశ్వరరావు ఒక మూటలో గంజాయి తరలిస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు.



సత్యదేవుడి సన్నిధిలో... ప్రసాద్‌స్కీం పనులకు మరో ముందడుగు



అన్నవరం దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేస్తున్న టూరిజం అధికారులు

అన్నవరం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): సత్యదేవుడి సన్నిధిలో గడిచిన తొమ్మిదేళ్లగా ఊరిస్తూ వస్తున్న కేంద్రప్రభుత్వ పథకం ప్రసాద్ స్కీం పనులకు మరో ముందడుగు పడింది. సుమారు రూ.25.32 కోట్లతో అన్నదానభవనం, క్యూ కాంప్లెక్స్, రిటైనింగ్ వాల్, మరుగుదొడ్లు, ఎలక్ట్రికల్ బస్సులు, చార్జింగ్‌స్టేషన్లకు సార్వత్రిక ఎన్నికలకు ముందు ఫిబ్రవరిలో ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అయితే ఎన్నికలు ముగిసి ఆరునెలలు గడిచినా పనులు ప్రారంభంకాలేదు. ఒక పర్యాయం టెండర్లు పిలిచి తరువాత టెండర్లను టూరిజంశాఖ రద్దు చేసింది. తిరిగి ఈనెల 9వతేదీన మరోసారి టెండర్లు పిలవగా 24వతేదీన టెండర్లు తెరవనున్నారు. తెరిచిన నెలరోజుల్లో పనులు ప్రారంభించడం జరుగుతుందని టూరిజం అధికారులు తెలిపారు. ఈమేరకు మంగళవారం దేవస్థానం ఈవో సుబ్బారావు, చైర్మన్ రోహిత్‌లతో ఆర్కిటెక్చర్స్ టి.బాలకృష్ణ, శ్రీనివాస్, టూరిజం ఏఈఈ వెంకటేష్ చర్చించి అన్నదాన భవనం నిర్మించబోయే టీటీడీ సత్రం స్థలాన్ని దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రధానంగా ప్రసాద్‌స్కీం ద్వారా నిర్మించబోయే అన్నదాన భవనం కోసం ఎదురుచూస్తున్నామని, ప్రస్తుతం అన్నదాన భవనం పూర్తిస్థాయిలో భక్తులకు సరిపోవడం లేదని వారికి వివరించగా నెలరోజుల్లో పనులు ప్రారంభమవుతాయని టూరిజం అధికారులు వివరించారు. కార్యక్రమంలో దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు వి.రామకృష్ణ, నూకరత్నం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నిత్యం యోగా అభ్యాసనంతో సహజంగా సుఖశాంతులు

అన్నవరం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ప్రతి వ్యక్తి అనునిత్యం యోగా, జ్ఞానయోగా అభ్యాసం ద్వారా సహజంగా సుఖశాంతులు పొందవచ్చునని ఉషాదీదీ పేర్కొన్నారు. 3రోజులపాటు సత్యదేవుడి సన్నిధిలో బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో జరిగే సర్వగుణ సంపన్నత యోగా బట్టిని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, తుని మాజీ ఎమ్మెల్యే అశోక్‌బాబు తదితరులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రతీ వ్యక్తి జీవితంలో సామాజిక, మానసిక ఒత్తిడితో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, దీంతో ప్రతిఒక్కరికి మనశ్శాంతి, సుఖం కావాలని అవన్నీ ఆధ్యాత్మిక భావం, యోగాభ్యాసం ద్వారా సిద్ధిస్తాయన్నారు. కార్యక్రమానికి ముంబాయి నుంచి హల్కాదీదీ, నాలుగుజిల్లాల ఇన్‌చార్జిలు రజనీ, అన్నపూర్ణ, సుమిత్రానంద సరస్వతీతో పాటుగా వివిధ ప్రాంతాల నుంచి సుమారు వెయ్యి మందికి పైగా బ్రహ్మకుమారీలు హాజరయ్యారు.



జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభిస్తున్న చైర్మన్ రోహిత్, బ్రహ్మకుమారీలు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బలోపేతమే లక్ష్యం

- ప్రతీ గ్రామంలో మోడల్ ప్రైమరీ పాఠశాల తప్పనిసరి
- విద్యాశాఖ ప్రాంతీయ సదస్సులో డైరెక్టర్ విజయరామరాజు



సదస్సులో మాట్లాడుతున్న విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు, పాల్గొన్న కలెక్టర్లు

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా విద్యాశాఖ ముందుకు సాగుతుందని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు అన్నారు. రాజమహేంద్రవరం శ్రీవెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో మంగళవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని మానవ వనరుల అధికారులు, ప్రధానోపాధ్యాయులతో రాష్ట్రంలో నూతన విద్యావిధానంపై నిర్వహించిన ప్రాంతీయ సదస్సులో ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయడానికి మానవ వనరుల విభాగంలో భాగస్వామ్యం అయిన మేధావి వర్గంతో అవగాహనతో కూడిన శిక్షణ కార్యక్రమాలను చేపట్టామని చెప్పారు. అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో 6,7,8 విద్యార్థులు ఉన్న చోట విద్యార్థుల సంఖ్యను బట్టి ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ గ్రామంలో మోడల్ ప్రైమరీ పాఠశాల తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ ప్రక్రియ సజావుగా పూర్తి చేయడానికి జిల్లా పరిపాలన యంత్రాంగం ప్రమేయం చాలా అవసరమన్నారు. అందుకనుగుణంగా ఆయా సమన్వయ శాఖల అధికారులతో వర్క్‌షాపును ఏర్పాటు చేశామన్నారు. నూతన ప్రతిపాదిత విధానంలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా శాటిలైట్ ఫౌండేషన్, ఫౌండేషన్, మోడల్ ప్రైమరీ, బేసిక్ ప్రైమరీ, హైస్కూల్‌గా పాఠశాలల ఉన్నతీకరణ చేస్తామన్నారు. ఈ మేరకు జిల్లాలో క్లస్టర్లు ఏర్పాటు, ఒక్కో క్లస్టర్ పరిధిలో 15 నుంచి 25 పాఠశాలలు ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వీటిలో చేపట్టాల్సిన మార్పులు చేర్పులపై అధ్యయనం చేసి నివేదిక ఇచ్చేందుకు కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. వారి అభిప్రాయాలను సమీకరించి ఒక సమగ్ర అధ్యయన నివేదిక రూపొందిస్తామని తెలిపారు.

ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డుల్లో మోడల్ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసేందుకు కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాల్య సంరక్షణ, విద్యసజావుగా ఉండేలా ఉమ్మడి అంగన్వాడీ కేంద్రాలను ప్రాథమిక పాఠశాలతో అనుసంధానించడం గాని లేదా సమీపంలోని అంగన్వాడీ కేంద్రాలను మార్చడం ద్వారా ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ఆయన సూచించారు. సమావేశంలో తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ కలెక్టర్లు పి.ప్రశాంతి, మహేష్ రావిరాల, ఎస్.షాన్‌మోహన్, కమిషనర్ కేతన్ గార్గ్, పాఠశాల విద్యా ప్రాంతీయ సంయుక్త డైరెక్టర్ జి.నాగమణి, ఆర్‌డీవోలు, డిప్యూటీ డీఈవోలు,ఎంఈవోలు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

90శాతం లక్ష్యాలను అధిగమించాం

పోస్టల్‌శాఖ బీమా పథకాలు అత్యంత ప్రయోజనకరం

రాజమహేంద్రవరం పోస్టల్ సూపరింటెండెంట్ శేషారావు



రాయవరంలో విలేకర్లతో మాట్లాడుతున్న శేషారావు

రాయవరం, జనవరి 21(ఆంధ్రజ్యోతి): ప్రజలకు అతి తక్కువ ప్రీమియంతో ఎక్కువ లబ్ధి పొందేలా పోస్టల్‌శాఖ నిర్వహిస్తున్న బీమా పథకాలు అత్యంత ప్రయోజనకరమని, ఈ ఏడాది మార్చి మాసాంతానికి రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో రూ.50 కోట్ల గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (ఆర్పీఎల్), పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్(పీఎల్ఐ) ప్రీమియం చేయాలన్నది లక్ష్యంకాగా ఇప్పటికే 90శాతం లక్ష్యాలను అధిగమించినట్టు రాజమహేంద్రవరం పోస్టల్ సూపరింటెండెంట్ కె.శేషారావు తెలిపారు. మంగళవారం రాయవరం తపాలా కార్యాలయాన్ని తనిఖీ చేసిన సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో రాజమహేంద్రవరం ఈస్టు, వెస్టు, రామచంద్రపురం, రంపచోడవరం, చింతూరుతో 5 డివిజన్లు, 63 సబ్ పోస్టు ఆఫీసులు, 307 బ్రాంచ్ పోస్టు ఆఫీసుల ద్వారా ఆర్‌డీ, టర్మ్ డిపాజిట్లు, ఎంఐఎస్, సీనియర్ సిటిజన్, కిసాన్ వికాస్ పత్రాలు, నేషనల్ సేవింగ్స్ స్కీమ్, సుకన్య సంవృద్ధి తదితర పథకాలను అందిస్తున్నామన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఖతాదారులందరికీ మెరుగైన ఆన్‌లైన్ సేవలందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. 2018లో ప్రధాని మోదీ ప్రారంభించిన ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్(ఐపీపీబీ) ద్వారా ప్రజలకు అన్ని సంక్షేమ పథకాల లబ్ధి నేరుగా అందా లన్న లక్ష్యంతో ఎన్‌పీసీఐను బ్యాంక్, పోస్టల్ సేవి ంగ్ ఖాతాదారులు ఉన్నవారికి అనుసంధానం చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలతో జిల్లా కలెక్టర్లు, ఎంపీడీవోల సహకారంతో రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో 1లక్షా 50 వేల మందికి ఎన్‌పీసీఐ చేయగలిగామన్నారు. పర్సంటేజ్ పరంగా రాజమహేంద్రవరం డివిజన్ రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. ఎన్‌పీసీఐ లింక్ చేసిన ఖాతాదారులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు నేరుగా వారి ఖాతాలకే జమ అవుతాయన్నారు. డివిజన్ పోస్టల్ కార్యాలయంలో పోస్‌పోర్ట్ కేంద్రం ద్వారా రోజూ 70 నుంచి 80 మంది వరకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నామని, నమోదుకు అవసరమైనపత్రాలతో వచ్చిన వారికి సత్వర సేవలు అందిస్తున్నామన్నారు. డివిజన్ పరిధిలో 34 శిక్షణ పొందిన సిబ్బంది ద్వారా ఆధార్ నమోదు, మార్పులు, చేర్పులు తదితర సేవలు తక్కువ ధరకు అందిస్తున్నట్టు చెప్పారు.

దేవదాయశాఖ డీసీ పర్యటన

కరప, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): దేవదాయశాఖ ఉభయగోదావరి జిల్లాల డిప్యూటీ కమిషనర్ డీఎల్‌వీ రమేష్‌బాబు మంగళవారం కరప మండలంలో పర్యటించారు. వేళంగిలో పాతూరి బులివెంకాయమ్మ సత్రాన్ని సందర్శించారు. సత్రం శిథిలావస్థకు చేరడంతో కూల్చివేసి కొత్త భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు ఇచ్చినట్టు ఈవో మోర్తా మురళీభద్రరావు డీసీకి తెలిపారు. సత్రం వంశపారంపర్య ధర్మకర్త మెర్ల సరోజామాణిక్యాంబ నూతన భవనానికి కొంతమొత్తం విరాళం ఇచ్చేందుకు ముందుకొచ్చినట్టు వివరించారు. దీంతో సత్రం కోసం భవనం నిర్మించి మిగిలిన ఖాళీస్థలంలో షాపులు నిర్మించేందుకు మూడేళ్ల లీజు కోసం ప్రతిపాదనలు పంపిస్తామని డీసీ వెల్లడించారు. అనంతరం కరప వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పెద్దాపురం మరిడమ్మ దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి, ఈవో తిరుమల రవితేజ, అర్చకులు పెద్దింటి అనంతాచార్యులు, గోపాలకృష్ణ పాల్గొన్నారు.



వేళంగి సత్రాన్ని పరిశీలిస్తున్న డీసీ

అంతర్జాతీయ క్రీడాకారులుగా రాణించాలి

కుడా చైర్మన్ తుమ్మల బాబు

'శ్రీప్రకాష్‌లో' ఘనంగా ముగిసిన జాతీయస్థాయి స్కూల్ చెస్ పోటీలు



విజేతలకు బహుమతులను అందజేస్తున్న తుమ్మల, అతిథులు

పెద్దాపురం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు అంతర్జాతీయ క్రీడాకారులుగా రాణించాలని కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. పెద్దాపురంలోని శ్రీప్రకాష్ సినర్జీస్ పాఠశాలలో గత 5 రోజులుగా జరిగిన జాతీయస్థాయి స్కూల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీల ముగింపు కార్యక్రమానికి మంగళవారం ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. ఏపీ చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు అడుసుమిల్లి సురేష్ మాట్లాడుతూ క్రీడాకారులకు గెలుపు, ఓటములు సహజమని, ఓటమిని విజయం సాధించడానికి మరో అవకాశం దక్కినట్టు భావించాలన్నారు. ముఖ్యంగా చెస్ క్రీడ పట్ల యువత ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఏపీ చెస్ అసోసియేషన్ చైర్మన్ కేవీవీ శర్మ మాట్లాడుతూ పెద్దాపురం శ్రీప్రకాష్ పాఠశాలలో జాతీయస్థాయి చెస్ పోటీలు నిర్వహించడం గర్వకారణమన్నారు. పాఠశాల డైరెక్టర్ సీహెచ్ విజయ్‌ప్రకాష్ మాట్లాడుతూ తమ పాఠశాలలో జాతీయస్థాయి పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సహకరించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలియచేశారు. అనంతరం పోటీల్లో విజేతలకు ముఖ్య అతిథుల చేతులమీదుగా బహుమతులందజేశారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ అజిత్‌కుమార్ వర్మ, ఆర్ఎస్ఎస్ రామచంద్రరావు, కాళ్ల జ్వాలాముఖి, చెస్ అసోసియేషన్ కార్యదర్శి జగదీష్, పాఠశాల ప్రిన్సిపాల్ యంవీఎస్ఎస్.మూర్తి, పాఠశాల కోఆర్డినేటర్ రామకృష్ణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

అలరించిన గాత్ర కచేరి

కార్పొరేషన్(కాకినాడ), జనవరి 21(ఆంధ్రజ్యోతి): సంగీత విద్వత్సభ కాకినాడ వారి ఆధ్వర్యంలో సూర్యకళా మందిరంలో సంక్రాంతి గానసభల పదిరోజుల కార్యక్రమాల్లో మంగళవారం మూడోరోజు కార్యక్రమంగా వసుధ రవి, చెన్నై వారి గాత్ర కచేరి అలరించింది. వసంత వర్ణంతో ప్రారంభించి ఆరభి రాగంలో త్యాగరాజస్వామి వారి ఘనరాగ పంచరత్న కీర్తన సాధించెనే ఓ మనసా, అన్నమాచార్యులవారు హిందోళం రాగంలో గరుడగమన తదితర కీర్తనలు గానం చేసి ఖైమరపించారు. వయోలిన్‌పై చిన్మయి, చెన్నై, మృదంగంపై కె.సద్గురుచరణ్ విజయవాడ సహకారాన్ని అందించారు. జ్యోతుల ఐశ్వర్య జ్యోతి ప్రజ్వలన చేశారు. డాక్టర్ ఎస్‌వీ.రావు, బుర్రా పద్మనాభం, వెన్నపు చక్రధరావు, ఎంవిజి కృష్ణంరాజు, నల్లమిల్లి మణిబాబు, వక్కలంక రామకృష్ణ పాల్గొన్నారు.



కాకినాడలో గాత్ర కచేరి దృశ్యం

అనధికార లేఅవుట్లను బ్లాక్‌లిస్టులో పెడతాం

ఎమ్మెల్యే గోరంట్ల


కాతేరులో మంచినీటి సమస్యపై అధికారులతో మాట్లాడుతున్న గోరంట్ల

రాజమహేంద్రవరం రూరల్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): అనధికార లేఅవుట్లన్నింటినీ బ్లాక్‌లిస్ట్‌లో పెడతామని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. మండలంలోని కాతేరు పంచాయతీ పరిధిలో ఉన్న శ్రీనివాస లేఅవుట్‌లో చాలాకాలంగా పారుతున్న మురికి నీరు కాలువను మూసివేసిన కారణంగా ముంపు సమస్యలతో ఉన్న కాలనీని ఆయన పరిశీలించి స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అడ్డగోలు విధానంతో అనధికార లేఅవుట్లను ప్రోత్స హించిందని తద్వారా ఆయా లేఅవుట్లలో మురిగినీరు పోయేందుకు వీలు లేకుండా వాటిని కూడా మూసి వేయ డంతో అ ప్రాంతాలన్నీ ముంపునకు గురౌతున్నాయన్నారు. అనధికార లేఅవుట్లను బ్లాక్ లిస్టులో పెట్టి ఆక్రమణల తొలగింపుకు తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. తమ ప్రాంతంలో మంచి నీటి సమస్య ఉందని స్థానిక మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలంటూ ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గంగిన హనుమంతరావు, నున్న కృష్ణ, బిక్కిన సాంబ శివరావు, గంగిన నాని, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి


రామకృష్ణ మిషన్‌లో స్వామి వివేకానంద జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం కల్చరల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): శ్రీరామకృష్ణ మఠంలో మంగళవారం స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి జపం, మంగళ హారతి, సుప్రభాతం, వేద పఠనం, భజనలు, విశేషపూజ, 10 గంటలకు హోమం నిర్వహించారు. స్వామి సేవ్యానందజీ మహరాజ్, స్వామి పరిజ్ఞాయానంద్ మహరాజ్‌లు స్వామి వివేకానంద జీవితం, సందేశాలపై ప్రసంగించారు. తదుపరి భజనలు, హారతి, పుష్పాంజలి కార్యక్రమాలు జరిగాయి. 600 మందికి పైగా భక్తులు తరలివచ్చారు. సాయంత్రం 5 గంటలకు శివ నామ సంకీర్తన, భజనలు, ఆరాత్రికం కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో స్వామి రఘువీరానందజీ మహరాజ్, స్వామి ప్రజ్ఞానాధానందజీ మహరాజ్, బ్రహ్మచారి కరణ్ మహరాజ్, భక్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రంగు పడింది..పేరు మారింది

- వ్యవసాయ కార్యాలయ భవనంపై మారినపేరు
- మండలంలోని 34 భవనాలకు మారనున్న పేర్లు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



రాజానగరంలో వ్యవసాయ కార్యాలయ భవనంపై రైతు సేవా కేంద్రంగా పేరు మార్పు చేసిన దృశ్యం

రాజానగరం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : రాజానగరం మండల వ్యవసాయాధికారుల తీరులో ఎట్టకేలకు మార్పు కానవస్తోంది. ఇంకా పాత వాసనలే పేరుతో మంగళవారం ఆంధ్రజ్యోతి పత్రికలో వెలువడిన కథనానికి అధికారులకు స్పందించారు. అనుకున్నదే తడవుగా రాజానగరం వ్యవసాయ కార్యాలయ భవనంపై గత ప్రభుత్వంలో రూపుదిద్దుకున్న రైతు భరోసా కేంద్రం పేరుతో పాటు మాజీ సీఎం చిత్రం స్థానంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు సేవాకేంద్రంగా పేరు మార్పు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి షేక్ ఇమామి ఖాసిం ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ రాజానగరం వ్యవసాయ కార్యాలయ భవనంపై పేరును మార్పు చేశామని, అలాగే మండలంలో ఉన్న 34 రైతుభరోసా కేంద్రాల పేర్లు, ఫొటోలను మరో రెండు రోజుల్లో పూర్తిగా మార్పు చేస్తామని చెప్పారు.

చిరంజీవి పార్క్‌ను అభివృద్ధి చేస్తున్నాం

- ఫిబ్రవరి రెండో వారంలో మెగా ఫ్యామిలీతో ప్రారంభం
- పార్కు పరిశీలనలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్


పార్కును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 21(ఆంధ్రజ్యోతి): బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుతో పాటు 11 మంది వీరుల విగ్రహాలతో అత్యద్భుతంగా రాజమహేంద్రవరం కంబాలచెరువు వద్ద ఉన్న చిరంజీవి పార్కును అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. పార్కు పనులను మంగళవారం పరిశీలించి మాట్లాడారు. అల్లూరి సీతారామరాజుకు రాజమహేంద్రవరంతో ఉన్న అనుబంధానికి గుర్తుగా ఈ పార్కులో రూ.50 లక్షలతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. పార్కు సుందరీకరణకు రూ.70 లక్షలు కేటాయించామన్నారు. ఈ పార్కును గతంలో మాజీ కేంద్ర మంత్రి చిరంజీవి ప్రారంభించారని గుర్తుచేశారు. ఈ పార్కు ప్రాధాన్యతను పెంచే పనులు ఫిబ్రవరి నెల రెండో వారంలో పూర్తవుతాయన్నారు. అప్పుడు పార్కు ప్రారంభోత్సవానికి మెగా ఫ్యామిలీ కుటుంబీకులను ఆహ్వానిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన నగర ఇన్‌చార్జి అనుశ్రీ సత్యనారాయణ, వై.శ్రీను, జామి సత్యనారాయణ పాల్గొన్నారు.

పైపులైను మరమ్మతులు చేపట్టాలి

రాజమహేంద్రవరం సెంట్రల్ విజిటబుల్ మార్కెట్ వద్ద తాగునీటి పైపులైన్‌కు తక్షణమే మరమ్మతులు చేసి తాగునీరందించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆదేశించారు. సెంట్రల్ విజిటబుల్ మార్కెట్‌ను మంగళవారం సాయంత్రం పరిశీలించారు. హెడ్ వాటర్‌ట్యాంక్ పగిలి తాగునీరు వృథాగా వ్యాపార సముదాయాల్లోకి వస్తుందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి మరమ్మతు లు చేయించాలని ఆదేశించారు. మార్కెట్ సమీపంలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలతో ఇబ్బందిపడుతున్నామని స్థానికులు చెప్పగా ఆయన వెంటనే పోలీసులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్, మజ్జి రాంబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరాలు

చాగల్లు, జనవరి 21(ఆంధ్రజ్యోతి): పశువులకు సంక్రమించే వ్యాధులపై రైతులకు అవగాహన ఉండాలని పశుసంవర్థకశాఖ సహాయ సంచాలకుడు ఎ.వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం చంద్రవరం, గౌరిపల్లి గ్రామాల్లో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించారు. పశువులకు సంక్రమించే వివిధ వ్యాధులకు సంబంధించి నివారణ టీకాలు వేశారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

చేతివృత్తిదారులకు ప్రత్యేక శిక్షణ: కమిషనర్

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 21(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో వివిధ రకాలైన సేవలు అందించేవారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి మెరుగైన అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ కేతన్ గార్గ్ అన్నారు. కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం నగరపాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో సర్వీస్ ప్రొవైడర్ల మేళా నిర్వహించారు. ప్లంబర్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రీషియన్లు, ఏసీ రిపేర్లు, ఇన్‌స్టాలేషన్, గీజర్, రిఫ్రిజిరేటర్, వాషింగ్‌మిషన్, బ్యూటీషియన్లు, సెలూన్ సర్వీసెస్ (పురుషులు, స్త్రీలు)కు నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తామన్నారు. అర్హులు నగరపాలక సంస్థలో మెప్మాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

24న సుకన్య సమృద్ధి యోజన మెగా మేళా

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 21(ఆంధ్రజ్యోతి): జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 24న ప్రత్యేకంగా సుకన్య సమృద్ధి యోజన మెగా మేళా నిర్వహిస్తున్నామని రాజమహేంద్రవరం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కె.శేషారావు తెలిపారు.ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలంతా సుకన్య సమృద్ధి యోజన మెగా మేళాలో పాల్గొని ఆడబిడ్డలకు ఖాతాను తెరిచి బంగారు భవిష్యత్తు ఇవ్వాలని కోరారు.

అభివృద్ధే కూటమి ధ్యేయం


వీరవరంలో పనులను పర్యవేక్షిస్తున్న నాయకులు

కడియం, జనవరి 21(ఆంధ్రజ్యోతి): అభివృద్ధే ధ్యేయంగా కూటమి పాలన సాగుతోందని జనసేన నాయకులు అన్నారు. వీరవరంలో ప్రధాన రోడ్డు నుంచి హైస్కూల్ రోడ్డు మీదుగా జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం పార్టీ నాయకుడు ఆదిమూలం సాయిబాబాతో పాటు పలువురు పరిశీలించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో అల్లంపల్లి ప్రసాద్, లంక అచ్యుతరామయ్య(చిన్నా), కేదారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సర్వోదయ సేవలను మరింత విస్తరిస్తాం

- రాష్ట్రాధ్యక్షుడు రాంబాబునాయుడు
- సర్వోదయ మండల్ జిల్లా కార్యనిర్వాహక కమిటీ ఎన్నిక


సమావేశంలో మాట్లాడుతున్న రాంబాబు నాయుడు, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మహ్మద్ హుస్సేన్

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సర్వోదయ మండల్ కార్యాచరణ, సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తామని రాష్ట్రాధ్యక్షుడు ఎస్.రాంబాబు వెల్లడించారు. రాజమహేంద్రవరంలో మంగళవారం సర్వోదయ సేవాసంఘ్ జాతీయ మేనేజింగ్ ట్రస్టీ, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మహ్మద్ హుస్సేన్ ఫరీద్ షేక్ పర్యవేక్షణలో సర్వోదయ మండల్ జిల్లా కార్యనిర్వాహక కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కమిటీ రానున్న రోజుల్లో ప్రజల్లో దేశభక్తిని పెంచడానికి, స్వాతంత్ర్య సమర యోధులు, మహనీయుల అడుగుజాడలను, ఆశయాలను ప్రజలకు గుర్తుచేస్తూ ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తోందన్నారు. ఈ క్రమంలో అన్ని జిల్లాలకు కార్యనిర్వాహక కమిటీలను నియమిస్తున్నామన్నారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా పి.వీరబాబు, ప్రతినిధిగా కొక్కిరపాటి పున్నయ్య, ఉపాధ్యక్షుడిగా వేమగిరి నిర్మలారాణి, ప్రధాన కార్యదర్శిగా ఎ.రవితేజ, కోశాధికారిగా జి.రవికుమార్, సహాయ కార్యదర్శిగా బి.లీలావతి, కార్యనిర్వాహక కార్యదర్శిగా కె.శేషయ్య, పౌర సంబంధ అధికారిగా కె.కిషోర్ రాజు, కార్యవర్గ సభ్యులుగా గందం విజయ్ జాకబ్, బలే మోషే, కండెల్లి శేఖర్‌లను ఎన్నుకున్నారు. ఆచార్య వినోబాబావే భూదాన్ మూమెంట్ క్యాలెండర్ ఆవిష్కరించారు.

25.16 ఎకరాలు.. రూ.5.10 లక్షల ఆదాయం

అన్నదాన సత్రం భూమిలో వరి పంటకు బహిరంగ వేలం


వేలం నిర్వహిస్తున్న దృశ్యం

రాజానగరం, జనవరి21 (ఆంధ్రజ్యోతి): దేవదాయ ధర్మాదాయశాఖ అధీనంలోని శ్రీరాజా కాండ్రేగుల జోగి జగన్నాథరావు పంతులు బహద్దూర్ అన్నదాన (ఫీడింగ్)సత్రం సంపూర్ణ హక్కు భుక్తంలో తూర్పుగోనగూడెంలోని 25.16 ఎకరాలు భూమిలో ప్రస్తుతం సాగులో ఉన్న వరి పైరు, చొప్ప గడ్డిని పండించుకుని పోయేందుకు సంబంధిత అధికారులు, పోలీసు బందోబస్తు సమక్షంలో స్థానిక అన్నదాన సత్రంలో ఈవో డి.సురేష్ బాబు మంగళవారం బహిరంగ వేలం నిర్వహించారు. ఎండోమెంట్ రాజమహేంద్రవరం తనిఖీదారు టీవీఎస్ఆర్ ప్రసాద్ పర్య వేక్షణలో నిర్వహించిన వేలంలో సుమారు 100 మంది రైతులు పాల్గొనగా వీరిలో 25 మంది రైతులు అధికారులు నిర్దేశించిన ప్రథమ ధరా వత్తు సొమ్ము రూ.25 వేలు చెల్లించినట్టు ఈవో సురేష్‌బాబు తెలిపారు. నలుగురు మాత్రమే పాటలో పాల్గొనగా సూర్యారావుపేటకు చెందిన వల్లభశెట్టి వెంకటరమణ వరి పంట కోత దశకు వచ్చిన తర్వాత కోసుకుని పోవుటకు గాను రూ.5.10 లక్షలకు హెచ్చుపాటదారుడిగా ధ్రువీకరించినట్టు ఈవో సురేష్‌బాబు తెలిపారు.

పశు సంరక్షణే కూటమి ప్రభుత్వ ధ్యేయం

• బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు బులిరెడ్డి


దివాన్‌చెరువు : పశువులకు పరీక్షలు చేస్తున్న పశు వైద్యాధికారి అరుణ


అనపర్తి: పీరా రామచంద్రపురంలో మందులు పంపిణీ చేస్తున్న బులిరెడ్డి

అనపర్తి, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : పశు సంరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రైతులకు ఆదాయం చేకూరే విధంగా పశు పోషణకు ప్రాధాన్యంను ఇస్తుందని అనపర్తి మండల బీజేపీ అధ్యక్షుడు కర్రి బులిరెడ్డి అన్నారు. పశు సంరక్షణశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పీరా రామచంద్రపురంలో నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో వచ్చే వ్యాధులను ఎప్పటికప్పుడు రైతులు గుర్తించి తగు చికిత్సను అందించాలని అన్నారు. డాక్టర్ వై.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 52 పశువులకు చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధులకు చికిత్సను అందించారు. 50మేకలు, 150 గొర్రెలకు నట్టల మందును పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తేతల సుధాకరరెడ్డి, కూటమి నాయకులు ద్వారంపూడి తాతారెడ్డి, పశు వైద్యులు డాక్టర్ టి రామచంద్రారెడ్డి, పారావెట్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

బిక్కవోలు: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఉచిత పశువైద్యశిబిరాలను పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కూటమి నేత నడింపిల్లి చిరంజీవిరాజు సూచించారు. రంగాపురం గ్రామంలో మంగళవారం జాతీయ పశు వ్యాధి నియంత్రణలో భాగంగా పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బిక్కవోలు మండల పశువైద్యాధికారి డాక్టర్ ప్రణీత్ గ్రామంలోని 200మేకలు, గొర్రెలు, 29 పశువులకు వైద్య సేవలు అందించి, నట్టల నివారణ మందులు, పశువ్యాధి చికిత్సలు, గర్భకోశ వ్యాధుల చికిత్సలు, మేకలు, గొర్రెలకు టీకాలు వేశారు. అనంతరం కూటమి నేతలు 27 మంది రైతులకు మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చెల్లే ఏసురత్నం, కూటమి నేతలు కానాటి అప్పలస్వామి, కనుమూరి సాయిరాజు, చెల్లే జోష్‌బాబు, కేతా రామకృష్ణ పశువైద్యులు రవికుమార్, వీర్రాజు, ఏహెచ్ఏ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

రంగంపేట: మండలంలో గల గ్రామాల్లో జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం సౌజన్యంతో రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశంపార్టీ రాష్ట్రలీగల్ సెల్ కార్యదర్శి నీలపాల త్రిమూర్తులు అన్నారు. మంగళవారం ఈలకొలను గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా రంగంపేట, వడిశలేరు పశువైద్యాధికారులు జహంగీర్, జాన్‌పాల్ మాట్లాడుతూ 54పశువులకు వైద్యసేవలు అందించామన్నారు.

దివాన్‌చెరువు: ప్రభుత్వం నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రాజానగరం మండలం పుణ్యక్షేత్రం పశువైద్యాధికారి డాక్టర్ ఎం.అరుణ కోరారు. మండలంలోని కొండగుంటూరులో మంగళవారం పశుఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పశుపోషణవల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాన కల్పించారు. ఈశిబిరంలో గేదెలు, గొర్రెలు, మేకలు, పౌల్ట్రీ తదితర 483 జంతువులకు చికిత్స చేశారు. పశుసంవర్ధకశాఖ డిడి డాక్టర్ మక్కిన వెంకటేశ్వర్లు శిబిరంను సందర్శించారు. స్థానిక నాయకులు ఎంటగట్ల రాంబాబు, పశుసంవర్ధకశాఖ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజానగరం: పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాజానగరం నియోజకవర్గంలో తలపెట్టిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ మూర్తి కోరారు. ఈసందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా కూటమి ప్రభుత్వం పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఈనెల 20 నుంచి 31వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈశిబిరాల్లో పశువులు, గొర్రెలు, మేకల్లో సంక్రమించే గర్భకోశ వ్యాధులు, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందన్నారు. రాజానగరం మండలంలో ఈ నెల 21వ తేదీన కొండగుంటూరు, 22న కానవరం,23న కలవచర్ల,24న శ్రీకృష్ణపట్నం, 25న ముక్కినాడ,27న నందరాడ,28న నరేంద్రపురం, 29న చక్రద్వారబంధ, 30న రాధేయపాలెం గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, పాడి రైతులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆసక్తికరమైన తరగతి గదిని రూపొందించండి

• ఏఎంవో గౌరీశంకర్రావు


గణిత కృత్యం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

దివాన్‌చెరువు, జనవరి21 (ఆంధ్రజ్యోతి) : శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఉపయోగించి ప్రాథమిక తరగతి ఉపాధ్యాయులు ఆసక్తికరమైన తరగతి గదిని రూపొందించాలని జిల్లా సమగ్రశిక్ష అకడమిక్ మోనట రింగ్ అధికారి డి.గౌరీ శంకరర్రావు తెలిపారు. మండలంలోని కొండగుంటూరులో సత్యసాయి పరిమళ పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతున్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణాతరగతులలో మంగళవారం ఆయన మాట్లాడారు. ఈశిక్షణ ఆసక్తికరంగా సాగుతోందన్నారు. కీరీసోర్స్ పర్సన్లు మోటూరి మంగారాణి, గౌతంకృష్ణలు పునాది అభ్యాసనంలో భాగంగా గణిత పాఠ్యాంశ బోధనలో కూడిక తీసివేత భావనలు సులభంగా అర్థమయ్యేరీతిలో ఎలా బోధించాలో ఐదు చిలుకలు గేయం ద్వారా చక్కగా వివరించారు. ఈ శిక్షణా తరగతులు శనివారంతో ముగుస్తాయని ఏఎంవో తెలిపారు. ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ అనూష, డైట్ లెక్చరర్ గంగాధరరావు, తూర్పుగోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లాల నుంచి 355 మంది ఒకటవ తరగతి బోధించే ఉపాధ్యాయులు హాజరయ్యారు.

పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల నిర్మూలన

• జోనల్ మలేరియా అధికారి డాక్టర్ ఆశ


బిక్కవోలు పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో సమీక్ష జరుపుతున్న జోనల్ మలేరియా అధికారి డాక్టర్ ఆశ

బిక్కవోలు, జనవరి 21(ఆంధ్రజ్యోతి): పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే దోమలు పెరగవని దీంతో మలేరియా, డెంగ్యూ వ్యాధులు దరిచేరవని జోనల్ మలేరియా అధికారి డాక్టర్ ఆశ సూచించారు. మంగళవారం ఆమె బిక్కవోలు పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా మలేరియా జ్వరం కేసుల నమోదు, డెంగీ టెస్టుల రికార్డులు, ల్యాబ్‌ను పరిశీలించారు. అనంతరం రాజారావుపేట, జువ్వలదొడ్డి ప్రాంతాల్లో ఇంటింటా పర్యటించి దోమలపై అవగాహన కల్పించారు. దోమల నిల్వ ప్రాంతాల్లో పరీక్షల నిమిత్తం దోమ లార్వాలను సేకరించారు. పీహెచ్‌సీ వైద్యులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈమె వెంట పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ దుర్గాదేవి, డాక్టర్ రుమన్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 2 వరకూ కొనసాగనున్న సర్వే

దివాన్‌చెరువు, జనవరి21 (ఆంధ్రజ్యోతి): పీహెచ్‌సీ పరిధిలో చేపట్టిన ఎల్‌సీడీసీ (చర్మ వ్యాధులపై) సర్వే కార్యక్రమం వచ్చేనెల 2వతేదీ వరకూ కొనసాగుతుందని పాలచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బెనడిక్ట్ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ అడిషనల్ డీఎంహెచ్‌వో, డీఎల్ఏటీవో డాక్టర్ వసుంధర ఆధ్వర్యంలో ఈ సర్వే జరుగుతోందన్నారు. తమ పీహెచ్‌సీలోని ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పి, హెల్త్‌అసిస్టెంట్, ఆశ కార్యకర్తలు ఇంటింటా తిరిగి ఎల్‌సీడీసీ సర్వే చేస్తున్నారన్నారు. గత నాలుగురోజులుగా చేపట్టిన ఈ సర్వేలో ఇంతవరకూ 26 శాతం జనాభాకు సర్వే పూర్తి చేశారు. ఇప్పటివరకూ ఒక్క కేసు కూడా నమోదుకాలేదన్నారు. వచ్చేనెల 2వ తేదీ నాటికి పీహెచ్‌సీ పరిధిలోని నూరుశాతం జనాభాకు ఈసర్వే పూర్తి చేసేవిధంగా ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నట్లు డాక్టర్ బెనడిక్ట్ తెలిపారు.

పౌష్టికాహారం అందించడమే లక్ష్యం

• జిల్లా టీడీపీ ప్రధానకార్యదర్శి ఆళ్ళ గోవింద్.

రంగంపేట, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఆళ్ళ గోవింద్ అన్నారు. మంగళవారం వడిశలేరులో ఎంపీపీ పాఠశాల ఆవరణలో అంగన్‌వాడీ కార్యకర్త, ఆయాలు కిచెన్ గార్డెన్ ద్వారా పండించిన ఆకుకూరలు, కూరగాయలను ఆయన గర్భిణులకు, బాలింతలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, ఐసీడీఎస్ పీవో జెస్సీఫ్లోరెన్స్, సూపర్ వైజర్ బేగం, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

తలుపులమ్మ ఆలయానికి రూ.లక్ష విరాళం


మహిళలకు చీరలు అందజేస్తున్న కంబాల

కోరుకొండ, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): కోరుకొండ తనకు సొంత కుటుంబం లాంటిదని తలుపులమ్మ అన్నసమారాధనకు రూ.1లక్ష విరాళాన్ని అందజేస్తానని విశ్వహిందూ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు పేర్కొన్నారు. కోరుకొండ దేవుని కోనేటివద్ద తలుపులమ్మ జాతర ముగింపు సందర్భంగా మంగళవారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సదర్భంగా లక్కీడ్రా నిర్వహించిన 60మంది మహిళలకు చీరలు అందజేశారు అనంతరం ఆలయ కమిటీకి అన్నదానం నిమిత్తం రూ.1లక్ష విరాళం అందజేశారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, అయ్యప్ప స్వామి ఆలయాల అభివృద్ధికి విరాళాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, ఆలయకమిటీ సభ్యులు బదిరెడ్డి దొర, ముత్యం శ్రీను పాల్గొన్నారు.

శ్రీప్రకాష్ విద్యార్థికి పాఠశాల విద్యా డైరెక్టర్ అభినందన

దివాన్‌చెరువు, జనవరి21 (ఆంధ్రజ్యోతి) : దివాన్‌చెరువులోని శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో పదో తరగతి చదువుతున్న కె.సెల్విన్‌ను పాఠశాల విద్యా డైరెక్టర్ విజయరామరాజు అభినందించి ప్రశంసాపత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈవిషయాన్ని పాఠశాల మేనేజర్ ఏఎస్ఎన్ మూర్తి విలేకరులకు తెలిపారు. ఈనెల 10నుంచి 14వరకూ మహబూబ్‌నగర్‌లో జరిగిన పాఠశాల విద్యాక్రీడాసమాఖ్య జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో మనరాష్ట్ర జట్టు తరపున పాల్గొని సెల్విన్ ప్రతిభ కనబరిచాడన్నారు. తద్వారా ఏపీ జట్టు వెండి పతకాన్ని కైవసం చేసుకోవడంలో కీలకపాత్ర పోషించాడని చెప్పారు. రాజమహేంద్రవరం వచ్చిన సందర్భంలో డైరెక్టర్ విజయరామరాజు విద్యార్థి సెల్విన్‌ను అభినందించారని మూర్తి చెప్పారు.

నిరక్షరాస్యతను నిర్మూలించాలి

వయోజన విద్య జిల్లా ఉప సంచాలకుడు పోశయ్య

రాజానగరం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : నిరక్షరాస్యత నిర్మూలన సమిష్టి బాధ్యతగా గుర్తించాలని వయోజన విద్య తూర్పు గోదావరి జిల్లాల ఉప సంచాలకుడు పసుపులేటి పోశయ్య పిలుపునిచ్చారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్), వయోజన విద్య విభాగం సమన్వయంతో రూపుదిద్దుకున్న ఉల్లాస్ సెకండ్ ఫేజ్‌లో భాగంగా రాజానగరం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఒక రోజు శిక్షణ తరగతులకు హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర క్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్‌లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ)కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.నిరక్షరాస్యులైన డ్వాక్రా సభ్యులు, వంట మనుషులు, అంగన్‌వాడీ ఆ యాలు, హెల్పర్లు, నైట్ వాచ్‌మెన్, పారిశుధ్య కార్మికులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమంలో నిరక్షరా స్యులుగా నమోదైన లబ్ధిదారులకు ప్రాథమిక అక్షరాస్యత సంఖ్యలపై వాచకాల ద్వారా బోధన తో పాటు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరా స్యత, క్రియాత్మక అక్షరాస్యతలపై వీడియోల ద్వారా అవగాహన కల్పిస్తూ మహిళల్లో సాధి కారత సాధించే దిశగా కృషి చేయాలన్నారు. గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు లేదా కమ్యూనిటీ హాల్లో ప్రతిరోజు సాయంత్రం సమయంలో 2 గంటల పాటు తరగతులు నిర్వహించాలన్నారు. జిల్లాల్లో నూరు శాతం అక్షరాస్యత సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాజానగరం ఎంపీడీవో జేప ఝాన్సీతో పాటు పెరవలి, నిడదవోలు, చాగల్లు, బిక్క వోలు, రంగంపేట మండలాలకు చెందిన ఎంపీడీవోలు,సెర్ప్ ఏపీఎంలు గుమ్మడి సునీత, కర్రి హేమ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా ఫిక్కి నాగేంద్ర

- ఇతర పార్టీలకంటే బీజేపీ భిన్నమైనది
- పార్టీ కోసం కష్టపడితే ఉన్నత పదవులు
- రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : ఏ రాజకీయపార్టీకైనా సంస్థాగతపరమైన బలం.. ఏ రకమైన కార్యాచరణతో ముందుకెళతామనేది ప్రధానంగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. రాజమహేంద్రవరం బీజేపీ కార్యాలయంలో మంగళ వారం నిర్వహించిన సమావేశంలో జిల్లా నూతన అధ్యక్షుడిని ప్రకటించారు. కొవ్వూరుకు చెందిన ఫిక్కి నాగేంద్ర జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అనంతరం పురందేశ్వరి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిని ఏకాభిప్రాయంతో ఎన్నుకున్నామన్నారు. ఇతర పార్టీలకంటే బీజేపీ భిన్నమైనది అని.. పార్టీకి అంకిత భావంతో పనిచేస్తే సాధారణ కార్యకర్తలు ఏ స్థాయికైనా సరే ఎదిగే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు అవ్వాలని ఆశించవచ్చని కానీ అందరికీ అవకాశం ఉండదన్నారు. ఆశించిన వారు నిరాశ చెందకుండా పార్టీ బలోపేతానికి పాటుపడాలన్నారు. పోటీ ఎన్నికల వరకూ మాత్రమే పరిమితం చేయాలన్నారు. నీ వర్గం, నా వర్గం అని భావించకూడదన్నారు. రాజమహేంద్రవరం జిల్లాలో లక్ష పైబడి సభ్యత్వాలు నమోదు చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు, నాయకులు బొమ్ముల దత్తు, రేలంగి శ్రీదేవి, మాలతీరాణి తదితరులు పాల్గొన్నారు.


నాగేంద్రకు నియామకపత్రం అందజేస్తున్న మాలతీరాణి.. చప్పట్లు కొట్టి అభినందనలు తెలియజేస్తున్న పురందేశ్వరి

రోడ్ కం రైలు బ్రిడ్జి కింద మంటలు

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 21(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం దోబీఘాట్ సమీపంలో రోడ్డుకం రైలు బ్రిడ్జి కింద స్తంభం వద్ద పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి.నగరంలోకి వచ్చిన వారు చూడడానికి.. నగర సంస్కృతిని ఇనుమడింప చేసేవిధంగా గత పుష్కరాల సమయంలో అట్ట సిమెంతో తయారు చేసిన నృత్య బంగిమల పెయింటింగ్‌లు అమర్చారు.ఆ అచ్చు బొమ్మ వద్ద మంగళవారం గుర్తుతెలియని వ్యక్తులు చెత్త తగలబెట్టడంతో అది ఆ పెయింటింగ్‌కు బొమ్మల కు అంటుకుని దగ్ధమైంది.పెద్దగా మంటలు రావడంతో స్థా నికులు ఆందోళన చెందారు.ఎందుకంటే పక్కనే గ్యాస్ గొడౌన్ ఉంది..మరో వైపు రైలు వచ్చినా ప్రమా దమే.స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక శాఖ చేరుకుని మంటలు అదుపుచేశారు.

బత్తుల వర్సెస్ జక్కంపూడి

- రాజానగరంలో రసవత్తర రాజకీయం
- దూషణలతో రోడ్డెక్కిన తాజా..మాజీ ఎమ్మెల్యేలు

రాజమహేంద్రవరం/కోరుకొండ, జనవరి 21(ఆంధ్రజ్యోతి) : రాజానగరంలో తాజా.. మాజీ ఎమ్మెల్యేల వార్ రచ్చకెక్కింది. నువ్వెంత అంటే నువ్వెంత అనే స్థాయి వరకూ వెళ్లారు.ఈ సంఘటన నియోజకవర్గంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వీరిద్దరూ రాజకీయ విమర్శలు మానేసి వ్యక్తిగత దూషణలతో రోడ్డెక్కడంతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.గత ఎన్నికల ముందు చాలా కాలం ఇద్దరూ వైసీపీలోనే ఉన్న సంగతి తెలిసిందే. రాజా అప్పట్లో ఎమ్మెల్యేగా ఉంటే బలరామకృష్ణ సతీమణి ఎంపీటీసీగా ఉండేవారు.ఆమెకు ఎంపీపీ పదవి ఇస్తానని రాజా మోసం చేసినట్టు బత్తుల ఆరోపించడంతో పాటు ఏకంగా జనసేనలో చేరి ఎమ్మెల్యే అయ్యారు. రాజా మాజీ అయిపోయారు. ఈ నేపథ్యంలో రాజానగరం నియోజకవర్గంలో జిల్లాలో ఎక్కడా లేనివిధంగా రాజకీయం రసవత్తరంగా నడుస్తోంది.ఫుల్‌టైం రాజకీయ నేత అయిన రాజా ఎమ్మెల్యే బత్తులను నిత్యం వెంటాడుతుండడంతో ఇద్దరి మధ్య వ్యక్తిగత దూషణలు మొదలయ్యాయి. సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు, జూదాలతో రూ.కోట్లు సంపాదించారని, ఆయనను పవన్ వెంటనే బర్తరఫ్ చేయాలని జక్కంపూడి డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం రాజాకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.దానిపై రాజా మంగళవారం తీవ్రంగా స్పందించారు.

నన్ను కెలక్కు.. నేను మంచోణ్ణి కాదు : ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



నన్ను కెలక్కు. నేను మంచోణ్ణి కాదు. ఎందుకునీ బతుకు. ఎలాగోలా రక్తం అమ్ముకుని బతుకుతున్నావు.పిల్లలుచేత దొంగ ఎగ్జామ్స్ రాయించి బతుకుతున్నావు.బతుకు.. అని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ.. మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మీద విరుచుకుపడ్డారు.ఈ మధ్య వాళ్ల పేర్ల మీద వీళ్ల పేర్ల మీద గోల్డ్ షాపు పెట్టావు. కోనసీమలో 80 ఎకరాల కొబ్బరి తోటలు కొన్నట్టు చెబుతున్నారు. గట్టిగా మందు అమ్ముకుంటున్నావు.మేం లిక్కర్ టెండర్లు పిలిచాం. జనసేన వాళ్లకు వాటాలు లేవు. మీ వైసీపీ వాళ్లకు కూడా ఆరు షాపులు వచ్చాయి. నేను వాటర్ బాటిల్ కూడా అడగలేదని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఎంపీటీసీ చేసినోడు ఎమ్మెల్యే ఏమవుతాడయ్యాఅనేవాడివి. అనవసరంగా నాతో పెట్టుకోకు. నేను మంచోణ్ణి కాదు..ఎంపీటీసీ చి న్న పదవేనని కెలి కావు.నీ పదవి ఊడ దొబ్బాను. నన్ను బర్త రఫ్ చేయ మంటావా పవన్ కల్యాణ్ దగ్గరకు వెళ్లగ లవా నీవు.. నన్ను బర్త రఫ్ చేయడం ఏంటి..ఓటర్లు నిన్నే బర్తరఫ్ చేశారు.మళ్లీ మళ్లీ కెలక్కు.. అన్ని వ్యాపారాలు చేసుకో.ఆరోగ్యం బాగా చూసుకో అని వ్యంగ్య బాణం సంధించడం గమనార్హం.

మీది పర్సంటేజీల బతుకు : మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



థర్డ్‌క్లాస్‌ఫెలోస్ రాజకీయాల్లోకి వస్తే ఎలా ఉంటుందో చూపించారు. మీది పర్సంటేజీల బతుకు.దోపిడీల బతుకు.భాష చూస్తే అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. నీ స్థాయికి నేను దిగజారను అని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. కోరుకొండలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణపై తీవ్ర విమర్శలు చేశారు.నీకు లాగ విజయవాడలో బాటా షోరూంలో దొంగతనం, దోపిడీ చేయలేదు. నమ్మినవాళ్లను మోసం చేసి డబ్బులు ఎత్తుకు రాలేదు.నాపై దొంగతనం కేసులు లేవు. ఉద్యోగాలు ఇప్పిస్తానని,రూ. రూ.3 లక్షల నుంచి రూ.10లక్షల వరకూ గుంజి పంగనామాలు పెట్టిన స్థాయి నాది కాదని దుయ్యబట్టారు. ఇంకా అనేక రకాలుగా ఆరోపణలు చేశారు.

ఏం చేద్దాం!

విరిగిన ఫ్యాన్ రెక్కలు తిరిగేనా..

- 7 నెలలుగా పత్తాలేని నాయకులు
- మంగళవారం కలిసిన నేతలు
- ఏడు నియోజకవర్గాల నుంచి రాక
- పార్టీ కార్యక్రమాలపై చర్చ
- మళ్లీ జనంలోకి వచ్చే యోచన
- జగన్‌ను రప్పించే ఆలోచన
- జిల్లాలో తీరని గ్రూపు తగాదాలు
- కూటమి బాట పట్టిన నాయకులు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

ఏడు నెలల పాటు వైసీపీ నేతలంతా ఏమైపోయారో తెలియదు.. కూటమి ప్రభుత్వం ఎన్నికైన తరువాత ఒక్కసారిగా కనుమరుగయ్యారు.. ఐదేళ్లు మీడియాలో హల్‌చల్ చేసిన నాయకులు ఓటమి పాలైన తరువాత కనిపించడమే మానేశారు..దీంతో ఆ నేతలంతా ఏమైపోయారనే చర్చ నడిచింది.ఇది గమనించిన అధినాయకుడు జగన్.. ఆందోళనలకు పిలుపునిచ్చారు.ఆ కార్యక్రమాలకు నాయకులు అడపా దడపా హాజరయ్యారు.ఇదిలా ఉండగా మంగళవారం రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరులోని నియోజకవర్గ కార్యాలయంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ సమక్షంలో మాజీ మంత్రి తానేటి వనిత, మాజీ ఎంపీ మార్గాని భరత్, మాజీ ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, డా. సూర్యనారాయణరెడ్డి, తలారి వెంకట్రావు, శ్రీనివాసనాయుడు,ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలైన డా.గూడూరి శ్రీనివాస్ సమావేశం అయ్యారు. ఈ సమావేశం అంశం ఆ నోటా ఈ నోటా పొక్కడంతో ఇంతకాలం తరువాత అంతా ఒక్కచోట చేరడం తీవ్ర చర్చనీయాంశమైంది.

కూటమి వైపే చూపు..

జిల్లాలో చాలా మంది వైసీపీ నేతలు కూటమిలో చేరిపోయారు.కొందరు సైలెంటైపోయారు. స్వయంగా జగన్ పిలిచినా చాలా మంది ముఖం చాటేస్తున్నారు. రెండు నెలల కిందట ప్రముఖ పారిశ్రామికవేత్త,గత ప్రభుత్వ సలహాదారుగా వ్యవహరించిన ఎస్.రాజీవ్‌కృష్ణ టీడీపీలో చేరారు.నిడదవోలు,కొవ్వూరు మునిసిపల్ చైర్మన్లు కూటమి నేతలతో టచ్‌లో ఉన్నారు. ఆయా నియోజకవర్గ వైసీపీ నాయకులతో అంటీ ముట్టనట్టుగానే ఉంటున్నారు. ఇక అనపర్తి, రాజానగరం, గోపాలపురం నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి వైసీపీలో వివిధ స్థాయిల్లో పనిచేసిన నేతలు తెలుగుదేశం, జనసేన, బీజేపీల్లో చేరడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు.కానీ ఆయా ప్రాంతాల్లో స్థానికంగా నెలకొన్న రాజకీయాల వల్ల కూటమి నేతలే అంగీకరించని పరిస్థితి ఏర్పడింది. స్థానిక ఎన్నికలు వచ్చేలోపు వైసీపీ మొత్తం ఖాళీ అయిపో తుందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెమ్మదిగా నెరవేరుస్తోంది. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్లు, రూ.4 వేల పింఛన్, మూడు ఉచిత సిలిండర్లు వంటి పథకాలు ఇప్పటికే అమలవుతున్నాయి. ఉచిత ఇసుక అమల్లోకి వచ్చింది. అమ్మకు వందనం, మహిళలకు ఉచిత ప్రయాణం వంటి వాటిపై కూడా స్పష్టత ఇచ్చింది. మరో పక్క జిల్లాలో కూటమికి ఆదరణ పెరుగుతోంది.


రాజమహేంద్రవరం రూరల్‌లో సమావేశమైన వైసీపీ నాయకులు చెల్లుబోయిన వేణు, భరత్, రాజా, వనిత, తలారి వెంకట్రావు, సత్తి సూర్య నారాయణరెడ్డి, గూడూరి, జీఎస్ నాయుడు

మనుగడకు ప్రయత్నాలు

జిల్లాలోని వైసీపీ నేతలు తమ మనుగడకు ప్రయత్నాలు ఆరంభించారు. కూటమి ప్రభుత్వం,నేతలపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారు.ఒకట్రెండు నెలల్లో తమ అధినేత జగన్‌ను జిల్లాలో తిప్పితే ఎలా ఉంటుందో అని.. దానికి జనసమీకరణ చేయగలమా లేదా అనే ఆలోచనలో పడ్డారు. తొలుత ఐక్యంగా ఉన్నట్టు కనిపించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఇప్పటికీ మాజీ ఎంపీ మార్గాని భరత్, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది.గత ఎన్నికల్లో కూడా వారి పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది. ఈ నేపథ్యంలో రెక్కలు ఊడిన ఫ్యాన్ మళ్లీ తిరిగేనా అనేది ప్రశ్నార్థకంగా మారింది. అనేక కేసుల్లో ఇరుక్కుని ఉన్న జగన్ పరిస్థితి ముందు ముందు ఎలా ఉంటుందో అనేది కూడా పార్టీ నేతలను వేధిస్తున్న ప్రశ్న. దీంతో చాలా మంది పార్టీ కండువా వేసుకుని ముందుకు వచ్చే ధైర్యమూ చేయడంలేదు.గతంలో వైసీపీ ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా టీడీపీ కేడర్ చెదరలేదు.ఎందుకంటే టీడీపీకి గ్రామ స్థాయి నుంచి కమిటీలు ఉన్నాయి.వైసీపీకి ఆ విధానమే లేదు.వలంటీర్ల మీదే పార్టీ నడిచింది. అదే ఇప్పుడు మాజీలు ఏం చేయలేని పరిస్థితికి తెచ్చినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.



నిర్మాగా మారిన సీటీఆర్ఐ

సీటీఆర్ఐను ఎన్ఆర్‌సీపీ రూపొందించారు..గత 75 ఏళ్లుగా పొగాకు రైతుల ఆర్థిక జీవన స్థితి గతులను మెరుగు పరచడానికి సీటీఆర్ఐ విశేషంగా కృషి చేసింది. మారిన పరిస్థితుల దృష్ట్యా ఈ సంస్థ పరిధిని పెంచుతూ పొగాకుతో పాటు అదనంగా పసుపు, మిరప, ఆముదం, అశ్వగంధ పంటలను చేర్చారు. ఈ మేరకు రాజమహేంద్రవరంలోని సీటీఆర్ఐలో మంగళవారం జరిగిన ఐసీఏఆర్-ఎన్ఆర్‌సీపీ అవతరణ వేడుకలు జరిగాయి. సీటీఆర్ఐ ఆవరణలో ఐదు రకాల ఉత్పత్తులతో వేసిన ముగ్గు ఆకట్టు కుంది. విలువ ఆధారిత వ్యవసాయోత్పత్తులను పెంచడమే లక్ష్యంగా ఈ మార్పు చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ హాజరయ్యారు. నిర్మా డైరెక్టర్ శేషుమాధవ్, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

- వివరాలు 3లో

నేటి నుంచి జేఈఈ మెయిన్స్

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : జేఈఈ మెయిన్స్ పరీక్షలు ఈ నెల 22 నుంచి 30వ తేదీ వరకూ జరుగుతాయని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జేఈఈ మెయిన్స్ -2025 పరీక్షల నిర్వహణపై సమన్వయశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. లూథర్‌గిరిలోని రాజీవ్‌గాంధీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ కేంద్రంగా ఈనెల 22, 23, 24, 28, 29, 30 తేదీల్లో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రంలో ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, వస్తువులను అనుమతించడం జరగదన్నారు. పరీక్షా కేంద్రం ఆవరణలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు.సమావేశంలో జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి టి.శ్రీనివాసరావు, సిటీ కోఆర్డినేటర్ రాజేంద్రనాథ్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాత్రి గస్తీని బలోపేతం చేద్దాం

క్రైం రివ్యూలో ఎస్పీ నరసింహ కిశోర్

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : ప్రాపర్టీ కేసుల నియంత్రణలో ప్రత్యేక చొరవచూపాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ డి.నరసింహకిషోర్ ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన నెలవారీ క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. విజిబుల్ పోలీసింగ్, రాత్రి గస్తీని మరింత బలోపేతం చేసి ఎన్ ఫోర్స్‌మెంట్ వర్క్ పెంచాలని సూచించారు. చోరీలను అరికట్టాలన్నారు. పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా ప్రతి ఒక్క రూ విధులు నిర్వర్తించాలన్నారు.ప్రజలతో చాలా మర్యాదగా వ్యవహరించాలన్నారు. మిస్సింగ్, పోక్సో, ఎస్టీ ఎస్టీ కేసులపై ఆరా తీశా రు. ఎప్పటికప్పుడు నేరస్తుల వివరాలు కచ్చితంగా అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. బహిరంగ మద్యపానం, డ్రంకెన్ డ్రైవ్‌పై ముమ్మరం గా తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.సారా,గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి దాడులు చేయాలన్నారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి ఆయా ప్రాంతాలలోని ప్రజల నుంచి సమాచారం తీసుకుని దాడులు నిర్వ హించాలని ఆదేశించారు. రోడ్డుప్రమాదాలు నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నా రు.సమీక్షలో అడిషనల్ ఎస్పీ అల్లూరి వెంకట సుబ్బరాజు, ఏఎస్పీ క్రైమ్స్ ఎల్.అర్జున్, ఏఆర్ ఏఎస్పీ ఎల్.చెంచిరెడ్డి, ఎస్బీ డీఎస్పీ బి.రామకృష్ణ, సీఐలు ఏ.శ్రీనివాసరావు, పవన్ కుమార్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

పోలీసుల అవగాహన ర్యాలీ

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 21(ఆంధ్రజ్యోతి): ప్రతి వాహనదారుడు రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ డి నరసింహకిషోర్ సూచించారు.జాతీయ రహదారి భద్రత మాసోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి జేఎన్ రోడ్డు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. బైక్ నడిపేవారు హెల్మెట్, కారు నడిపేవారు సీటు బెల్ట్ తప్పక పెట్టుకోవాలని, త్రిబుల్ రైడిం గ్ చేయడం, రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం,ఆటోల్లో మితిమీరి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు.నిబంధనలు పాటించి సు రక్షిత ప్రయాణం చేయాలని సూచించారు.


అవగాహన ర్యాలీ చేస్తున్న ఎస్పీ నరసింహ కిశోర్, అధికారులు


ఎస్పీకి మొక్కలు అందజేస్తున్న డీఎస్పీలు

డీఎస్పీల బాధ్యతల స్వీకరణ

రాజమహేంద్రవరం సిటీ/కోరుకొండ, జనవరి 21(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని ఈస్ట్, నార్త్ జోన్ల పరిధిలలో నూతన డీఎస్పీలు బాధ్యతలు స్వీకరించారు. కొత్తగా శిక్షణ పూర్తి చేసుకున్న బి.విద్య ఈస్ట్‌జోన్ డీఎస్పీగా, వై.శ్రీకాంత్‌ను నార్త్ జోన్ డీఎస్పీలుగా ప్రభుత్వం నియమించింది.ఈ మేరకు మంగళవారం బాధ్యతలు స్వీకరించి జిల్లా ఎస్పీ డి నరసింహకిశోర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. వారికి ఎస్పీ అభినందనలు తెలిపారు. కోరుకొండలో గుంటూరు జిల్లా తాటికొండకు చెందిన శ్రీకాంత్ డీఎస్పీగా తొలి ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు సహకారశాఖలో సబ్ రిజిస్ట్రార్‌గా రెవెన్యూ డిపార్టుమెంట్‌లో పనిచేశారు. గతంలో కోరుకొండ డీఎస్పీగా పనిచేసిన కె. శ్రీనివాసులు అడిషనల్ డీఎస్పీగా పదోన్నతి పొందడంతో ఆ స్థానంలో కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ ఇన్‌చార్జ్ డీఎస్పీగా కొనసాగారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బలోపేతమే లక్ష్యం 8

ఇలాగేనా రహదారి భద్రత!


పడి..పోతారు చూడండి సార్ : కొవ్వూరు మెయిన్‌రోడ్డుపై లారీల నుంచి జారిపడిన ఇసుక

ఒక పక్కన జిల్లా అధికారులు జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు ఘనంగా చేస్తున్నారు.. హెల్మెట్ పెట్టుకోండి.. సీటు బెల్ట్ పెట్టుకోండి అని సూచనలు చేస్తున్నారు.. రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై మాత్రం అన్వేషించడం లేదు. ఈ చిత్రంలో చూడండి..కొవ్వూరులో మెయిన్‌రోడ్డుపై లారీల నుంచి జారిపడిన ఇసుక ఎలా ఉండిపోయింది.. ఎవరైనా ద్విచక్ర వాహనదారుడు వేగంగా వస్తే అంతే మరి.. ఈ ఒక్క చోటే కాదు..జిల్లా వ్యాప్తంగా ఇసుక ర్యాంపులు ఉన్న ప్రతిచోటా ఇదే పరిస్థితి.. వీటిపై ఒక్కసారి దృష్టి పెట్టండి మరి..

- వివరాలు 8లో

పోషక వాటికలను అభివృద్ధి చేసుకోవాలి

ఐసీడీఎస్ పీవో మమ్మీ



పోతవరంలో సేంద్రీయ పద్ధతిలో పండించిన ఆకు కూరలు అందిస్తున్న దృశ్యం

చాగల్లు, జనవరి 21(ఆంధ్రజ్యోతి): ప్రతి అంగన్‌వాడి కేంద్రంలోను పోషక వాటికలను అభివృద్ధి చేసుకోవాలని ఐసీడీఎస్ పీవో డి.మమ్మీ అన్నారు. మండలంలోని చిక్కాల 130వ అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో అభివృద్ధి చేసిన పోషక వాటికలోని ఆకు కూరలను సిబ్బందికి, గర్భిణులకు, బాలింతలకు మంగళవారం అందజేశారు. ఎన్నో పోషక విలువలు కలిగిన ఆకుకూరలను మన పెరట్లోనే పండించుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పి.పద్మావతి, సర్పంచ్ కె.మణి, అంగన్‌వాడి సిబ్బంది ఎస్.సత్యవాణి, శాంతకుమారి, గంగారత్నం, ఎంవీ ఎస్ మహాలక్ష్మి పాల్గొన్నారు.

నల్లజర్ల: సేంద్రీయ పద్ధ తుల్లో పండించిన ఆహార ఉత్ప త్తులను ప్రతి ఇంట్లో వినియోగించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం పోతవరంలో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో కిచెన్ గార్డెన్ ద్వారా సేంద్రీయ పద్ధతుల్లో పండించిన ఆకుకూరలను అందించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందుల్ని విచక్షణ రహితంగా వాడడంతో గాలితోపాటు నీరు, ఆహారం కలుషితమవుతున్నాయని, వీటిని తినడం వల్ల దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో కృష్ణకుమారి, రాజేశ్వరి,పాల్గొన్నారు.

'లేబర్ కోడ్‌లతో కార్మికుల శ్రమ దోపిడీ'



సమావేశంలో మాట్లాడుతున్న కార్మిక సంఘాల నాయకులు

దేవరపల్లి, జనవరి 21(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తోందని వివిధ కార్మిక సంఘం నాయకులు సీహెచ్ రమేష్, ఎస్కే మస్తాన్ అన్నారు. దేవరపల్లిలో మంగళవారం వివిధ కార్మిక సంఘాల నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లుగా చేయడం వల్ల కార్మికుల శ్రమ దోపిడీకి గురవుతోందని విమర్శించారు. పెట్టుబడి దారులకు, కార్పొరేట్ సంస్థలకు, దేశసంపదను దోచిపెడుతున్నారని విమర్శించారు. 8గంటల పనిని నాన్ని 12గంటలకు పెంచిందని 15వేల వేతనం తీసుకునే వారు కార్మికుల పరిధిలోకి రారని కనీస వేతన చట్టాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు రత్నాజీ, నాగేశ్వరరావు, ఆచంట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేకు రైతులు సహకరించాలి



వీరవల్లిలో రీసర్వే పనులు ప్రారంభిస్తున్న అధికారులు

నల్లజర్ల, జనవరి 21(ఆంధ్రజ్యోతి): నల్లజర్ల మండలం అనంతపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న వీరవల్లి రెవెన్యూ గ్రామంలో మంగళవారం రీసర్వే పనులు ప్రారంభించారు. వీఆర్వో రామసీత ఆధ్వర్యంలో ప్రతి సర్వే నెంబరును పరిశీలించి రీసర్వే పనులు చేపట్టారు. ఈ సందర్భంగా వీఆర్వో మాట్లాడుతూ ప్రతి రైతు తమకు ఉన్న రికార్డులను రెవెన్యూ అధికారులకు అప్పగిస్తే వాటి ప్రకారం రీసర్వే చేసి వారి భూమి ప్రకారం ఎల్‌పీఎం నెంబరు కేటాయిస్తారన్నారు. రీసర్వేలో అభ్యంతరాలుంటే వెంటనే తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని, రైతులంతా రీసర్వేకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సర్వేయర్లు సంతోష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో ప్రైమరీ పాఠశాల ఉండాలి

- ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యం
- విద్యాశాఖ ప్రాంతీయ సదస్సులో విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న విజయరామరాజు

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా విద్యాశాఖ ముందుకు సాగుతుందని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు అన్నారు. రాజమహేంద్రవరం శ్రీవెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో మంగళవారం ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా పరిధిలోని మానవ వనరుల అధికారులు, ప్రధానోపాధ్యాయులతో రాష్ట్రంలో నూతన విద్యావిధానంపై నిర్వహించిన ప్రాంతీయ సదస్సులో ఆయన మాట్లాడారు. పాఠశాలలో విద్యను బలోపేతం చేయడానికి మానవ వనరుల విభాగంలో భాగస్వామ్యం అయిన మేధావి వర్గంతో అవగాహనతో కూడిన శిక్షణ కార్యక్రమాలను చేపట్టామని చెప్పారు. అప్పర్ ప్రైమరి పాఠశాలల్లో 6,7,8 విద్యార్థులు ఉన్న చోట విద్యార్థుల సంఖ్యను బట్టి ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో మోడల్ ప్రైమరీ పాఠశాల తప్పనిసరిగా ఉండాలన్నారు.ఈ ప్రక్రియ సజావుగా పూర్తి చేయడానికి జిల్లా పరిపాలన యంత్రాంగం ప్రమేయం చాలా అవసరమన్నారు. అందుకు అనుగుణంగా ఆయా సమన్వయ శాఖల అధికారులతో వర్క్‌షాపును ఏర్పాటు చేశామన్నారు. నూతన ప్రతిపాదిత విధానంలో విద్యార్థుల సంఖ్యను బట్టి శాటిలైట్ ఫౌండేషన్, ఫౌండేషన్ , మోడల్ ప్రైమరీ ,బేసిక్ ప్రైమరీ, హైస్కూల్‌గా పాఠశాలల ఉన్నతీకరణ చేస్తామన్నారు. ఈ మేరకు జిల్లాలో క్లస్టర్లు ఏర్పాటు, ఒక్కో క్లస్టర్ పరిధిలో 15 నుంచి 25 పాఠశాలలు ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వీటిలో చేపట్టాల్సిన మార్పులు చేర్పులపై అధ్యయనం చేసి నివేదిక ఇచ్చేందుకు కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. వారి అభిప్రాయాలను సమీకరించి ఒక సమగ్ర అధ్యయన నివేదిక రూపొందిస్తామని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ, మునిసిపల్ వార్డుల్లో మోడల్ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసేందుకు కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాల్య సంరక్షణ, విద్యసజావుగా ఉండేలా ఉమ్మడి అంగన్వాడీ కేంద్రాలను ప్రాథమిక పాఠశాలతో అనుసంధానించడం గాని లేదా సమీపంలోని అంగన్వాడీ కేంద్రాలను మార్చడం ద్వారా ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. సమావేశంలో తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల కలెక్టర్లు పి.ప్రశాంతి, మహేష్ రావిరాల, ఎస్.షాన్ మోహన్, కమిషనర్ కేతన్ గార్గ్, పాఠశాల విద్యా ప్రాంతీయ సంయుక్త డైరెక్టర్ జి.నాగమణి, ఆర్‌డీవోలు, డిప్యూటీ డీఈవోలు, ఎంఈవోలు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

కలిసి రాని 'సీజన్'

- సీజనల్ చామంతులకు గడ్డుకాలం
- పండుగలొచ్చినా అమ్మకాలు డల్



కడియం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఏటా క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి వేడుకల్లో సందడి చేసే సీజనల్ పుష్పాలు ఈ ఏడాది అమ్మకాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. పండుగలు వచ్చి వెళ్లిపోయినా, కొనుగోలుదారులు రాక ఈ రంగురంగుల సీజనల్ మొక్క లు అన్ని నర్సరీల్లోనే ఉండిపోయాయి. ఈ పండుగల్లో అలంకరణకు ఈ మొక్కలను అధికంగా వినియోగిస్తారు. అందుకే ప్రతీ ఏటా పెద్దఎత్తున నర్సరీ రైతులు ఈ మొక్కలను ఉత్పత్తి చేసి అమ్మకాలకు సిద్ధం చేస్తారు. ఈ ఏడాది తుఫాన్ వంటి ప్రకృతి వైపరీత్యాలు లేకపోవడం వల్ల మొక్కలు పూర్తిస్థాయిలో వికసించాయి. కానీ అమ్మకాలు లేకపోవడంతో నర్సరీ రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కేవలం మంచు కురిసే శీతాకాల సమయంలో మాత్రమే ఈ సీజనల్ పుష్పాలు వికసించి ఫిబ్రవరి మాసం ఎండ చుర్రుమనగానే వాడిపోతాయి. అందుకనే వీటిని సంక్రాంతి నాటికి అమ్మకాలు పూర్తిచేస్తారు. అయితే అమ్మకాలు లేకపోవడంతో నర్సరీల్లో ఈ మొక్కలు ఉండిపోయాయి. సందర్శకులను అలరిస్తున్నా.. ఈ మొక్కలు రైతులకు మాత్రం విక్రయాలు సాగడం లేదు. కడియం మండలం వ్యాప్తంగా వందలాది ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ నర్సరీల నుంచి కొనుగోలుదారులు ప్రతీ ఏటా పెద్దఎత్తున సీజనల్ మొక్కలు కొనుగోలు చేసి తీసుకెళుతుంటారు. ఈ ఏడాది అమ్మకాలు అంతంత మాత్రంగా ఉండడంతో రైతులు ధరలు కూడా తగ్గించారు. సైజును బట్టి మొక్క ఒక్కంటికి రూ.100 నుంచి 150 కు విక్రయించే ఈ మొక్కలను 50 నుంచి 100 వరకు అమ్మకాలు చేస్తున్నారు.

కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

నిర్లక్ష్యం మాటున

ప్రమాదం!



కొవ్వూరు గోష్పాదక్షేత్రం వద్ద రోడ్డుపై ఉన్న ఇసుక

- లారీల నుంచి పడుతున్న ఇసుక
- నిబంధనలు పాటించని డ్రైవర్లు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైనం
- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని రవాణాశాఖ అధికారులు
- కొవ్వూరులో అనేక చోట్ల లారీల నుంచి రోడ్డుపైకి చేరుతున్న ఇసుక
- శుభ్రం చేయని మునిసిపల్ సిబ్బంది

కొవ్వూరు, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఇసుక రవాణా వాహనదారుల నిర్లక్ష్యానికి ద్విచక్ర వాహనదారులు బలైపోతున్నారు. ఇసుక లారీలలో నిబంధనలకు విరుద్ధంగా వాహన సామర్థ్యానికి మించి టన్నుల కొద్ది ఇసుక రవాణా సాగిస్తున్నారు. దీంతో కొవ్వూరు మండలం వాడపల్లి నుంచి పట్టణంలో మెరకవీధి వాటర్ ట్యాంకు వరకు అడుగడుగునా లారీల నుంచి ఇసుక జారిపడి ప్రమాదకరంగా మారింది. విజయవాడ, విశాఖపట్నం వైపు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ఈ మార్గంలో వాహన రాకపోకలు అధికంగా ఉంటాయి. వేగంగా వస్తున్న వాహనదారులు ఇసుకలో జారిపడి గాయాల పాలై, ప్రాణాపాయానికి గురవుతున్నారు. సామర్థ్యానికి మించి లారీల్లో ఇసుక లోడ్ చేయకూడదని, లారీల్లో లోడ్ చేసిన ఇసుక గాలికి ఎగరకుండా క్లాత్ కట్టాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఆచరణలో అమలు కావడం లేదు. రవాణాశాఖ అధికారులు తమకు పట్టనట్టు వ్యవహరిస్తుండడంతో ఇసుక లారీల యజమానులు, డ్రైవర్లు ఇష్టారాజ్యంగా రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో మండలంలోని వాడపల్లి, ఔరంగాబాద్, ఏరినమ్మ ఘాట్ ర్యాంపుల నుంచి పైకి వచ్చే రోడ్లపైన, ఎంపీడీవో కార్యాలయం ఎదుట, టీటీడీ కల్యాణ మండపం ఎదుట, మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు నివాసం ఎదుట, హేవ్‌లాక్ వంతెన సమీపంలోను, గోష్పాదక్షేత్రం, లాంచీల రేవు, భక్తాంజనేయ స్నానఘట్టం, గోదావరి మాత విగ్రహం టర్నింగ్, వాటర్‌ట్యాంకు వద్ద రోడ్డుపై ఇసుక జారిపడి ప్రమాదకరంగా మారింది. అంతేకాకుండా టోల్‌గేట్ సెంటర్ నుంచి వాటర్‌ట్యాంకు వరకు రోడ్డుకు ఎడమ పక్కన ఇసుక దార పోసినట్టు పడి వుంది. భారీ వాహనాలు వచ్చినప్పుడు రోడ్డు మార్జిన్‌లోకి వచ్చిన వాహనదారులు ఇసుకలో జారిపోతున్నారు. ప్రతిరోజు అనేక మంది గాయాల పాలవుతున్నారు. రోడ్డుపై పడిన ఇసుకను శుభ్రం చేయవలసిన ఆర్‌అండ్‌బీ అధికారులు గాని, మున్సిపల్ సిబ్బంది అటు వైపు కన్నెత్తి చూడడం లేదు. ఈ విషయమై మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో కౌన్సిలర్లు అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినా చర్యలు శూన్యం. ఇకనైనా మున్సిపల్ అధి కారులు, పాలక వర్గ సభ్యులు స్పందించి రోడ్డు కం రైలు బ్రిడ్జి నుంచి గోదావరి మాత విగ్రహం వరకు ఏటిగట్టు రోడ్డుపై పడిన ఇసుకను పూర్తిగా తొలగించి, వాహనదారులను ప్రమాదాల నుంచి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. ఇసుక లారీలు నిబంధనలు పాటించేలా రవాణాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.





గోదావరి మాత విగ్రహం వద్ద రోడ్డుపై ఉన్న ఇసుక

స్టీల్ ప్లాంట్‌కు ఆర్థిక సాయంపై హర్షం



సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

- ఉక్కు పరిశ్రమ పునరుజ్జీవానికి కూటమి సహకారం: ముప్పిడి
- సీఎం చంద్రబాబు కృషితో పరిశ్రమకు ఆర్థిక భరోసా: మద్దిపాటి

కొవ్వూరు, జనవరి 21(ఆంధ్రజ్యోతి): విశాఖ స్టీలు ప్లాంట్‌ను పునరుజ్జీవింపజేయడానికి కూటమి ప్రభుత్వం అన్నివిధాల సహకారం అందజేస్తోందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేసేందుకు, దాని ఆస్తులను అమ్ముకోవాలని జగన్‌రెడ్డి ప్రయత్నించారన్నారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న స్టీలు ప్లాంట్ వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకు పోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. సీఎం చంద్రబాబు కృషి ఫలితంగా ఆర్థిక సంక్షోభంలో ఉన్న స్టీలు ప్లాంట్‌కు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీ ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోద్ర ముద్ర వేసిందన్నారు. వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినా వారి మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. ఇదిలా ఉండగా కొవ్వూరులోని టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో కాపవరం గ్రామానికి చెందిన సుంకర పెద్ద సత్యవతికి సీఎం సహాయనిధి నుంచి మంజూరయిన రూ.36,535 చెక్కును ఎమ్మెల్యే ముప్పిడి లబ్ధిదారురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యుడు కంటమణి రామకృష్ణారావు, వట్టికూటి వెంకటేశ్వరరావు, కాపవరం ఎంపీటీసీ ఎరుబండి సురేష్, పెనుమాక జయరాజు, చౌటిపల్లి శివ, కేవీకే రంగరావు, గొరిజాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికే మణిహారం: మద్దిపాటి



గోపాలపురం, జనవరి 21(ఆంధ్రజ్యోతి): విశాఖ ఉక్కు పరిశ్రమ ఉత్తరాంధ్రకేకాక రాష్ట్రానికే మణిహారమని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు మంగళవారం ఓ ప్రకటనలో అన్నారు. స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం నిధులు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. వేలాది మంది తెలుగు ప్రజలు ఉత్తరాంధ్రలో చేసిన పోరాటాలు, త్యాగాల ఫలితంగా ఏర్పడిన విశాఖ ఉక్కు పరిశ్రమను పునరుజ్జీవింపజేయడానికి ఎన్‌డీఏ ప్రభుత్వం అన్నివిధాల సహకారం అందిస్తోందన్నారు. సీఎం చంద్రబాబు కృషితో పరిశ్రమకు ఆర్థిక భరోసా లభించిందన్నారు. స్టీల్ ప్లాంట్ సంక్షోభం నుంచి బయటపడాలంటే రూ.18 వేల కోట్లైనా అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్రాధ్యక్షుడు బళ్లా శ్రీనివాసరావు విన్నవించిన వెంటనే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు, ముడిసరుకుకు, బ్యాంకు అప్పుల చెల్లింపులకు మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించిందని పేర్కొన్నారు.

పశువుల వ్యాధులపై
అవగాహన ఉండాలి

చాగల్లు, జనవరి 21(ఆంధ్రజ్యోతి): పశువులకు సంక్రమించే వ్యాధులపై రైతులకు అవగాహన ఉండాలని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకుడు ఎ.వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం చంద్రవరం, గౌరిపల్లి గ్రామాల్లో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించారు. పశువులకు సంక్రమించే వివిధ వ్యాధులకు సంబంధించి నివారణ టీకాలు వేశారు. గర్భకోశ వ్యాధులకు చికిత్స, చూలి పరీక్షలు నిర్వహించారు. జిల్లా పశు సంవర్ధక అధికారి టి.శ్రీనివాసరావు శిబిరాన్ని సందర్శించారు. కార్యక్రమంలో ఏడీ సత్యనారాయణ, పశువైద్యాధికారి యు.ముఖేష్, జీవీ నరసింహమూర్తి, మద్దిపాటి వీరరాఘవులు, గద్దె వీర్రాజు, ఉప్పులూరి శ్రీహరి పాల్గొన్నారు.

వేగేశ్వరపురం శివాలయ అర్చకుడికి
త్వరలో జీతభత్యాల చెల్లింపు



తాళ్లపూడి, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేగేశ్వరపురంలోని ఛాయా సోమేశ్వరస్వామి శివాలయంలో అర్చకుడు ధనుంజయశర్మకు ఇవ్వాల్సిన జీత భత్యాలు సరిగా ఇవ్వడం లేదన్న విషయంపై సోమవారం కొద్ది సేపు శివాలయం గేట్లు మూసివేశారు. తమకు లక్షలాది రూపాయల జీత భత్యాల రావాలని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న దేవదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ నరసింహ, ఈవో శివ మంగళవారం గ్రామానికి విచ్చేశారు. అర్చకులకు ఆలయంలో జరిగిన కల్యాణాలు, ఇతర కార్యక్రమాల్లో భాగంగా చెల్లించాల్సిన రూ.1.20 లక్షలు త్వరలోనే చెల్లిస్తామని అలయాధికారులు తెలిపారు. సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు మాట్లాడుతూ దేవాలయ భూముల కౌలుకు సంబంధించిన విషయం ఓ కొలిక్కి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. ఈ సందర్భంగా బల్లిపాడు, ప్రక్కిలంక తదితర గ్రామాల శివాలయాల అర్చకులు తమ జీత భత్యాల సమస్యలను ఇన్స్‌పెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో కైగాల రాంబాబు, జంధ్యాల గంగాధరశర్మ, కూచిభట్ల ప్రసాదు, ఇందుగల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శాలువాల పంపిణీ

చాగల్లు, జనవరి 21(ఆంధ్రజ్యోతి): స్థానిక పంచాయతీలో పనిచేసే పారిశుధ్య కార్మికులు, పేదలకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలు పంపిణీ చేశారు. సంస్థ సీనియర్ సభ్యుడు గ్రంధి రాంబాబు.. ఆయన తల్లిదండ్రులు సుబ్బారావు, సూర్యవతిల జ్ఞాపకార్థం వీటిని అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏవీ సత్యనారాయణ, వీవీ రామారావు, గ్రంధి సుభాష్, పచ్చిపులుసు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ సంప్రదాయాల్ని పరిరక్షించుకోవాలి

- విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యరవికుమార్
- ముగిసిన అఖిలాంధ్ర సాధు పరిషత్ మహోత్సవాలు



ఇష్టదాష్టక లహరి పుస్తకాన్ని ఆవిష్కరించిన మాతాజీలు, స్వామిజీలు

దేవరపల్లి, జనవరి 21(ఆంధ్రజ్యోతి): హిందూ సంప్రదాయాల్ని పరిరక్షించుకోవడానికి, దేవాలయాల ఆస్తులను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తనికెళ్ల సత్యరవికుమార్ అన్నారు. దేవరపల్లి కరుటూరి ఫంక్షన్ హాలులో నిర్వహిస్తున్న అఖిలాంధ్ర సాధుపరిషత్ 60వ మహోత్సవాలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో రవికుమార్ మాట్లాడుతూ హిందూ దేవా లయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని, ప్రభుత్వాల జోక్యం లేకుండా హిందువులే నిర్వహించే విధంగా ప్రత్యేక చట్టం తేవాలన్నారు. ప్రపంచ దేశాల్లో అశాంతి, యుద్ధవాతావరణం నెలకొందన్నారు. కాశ్మీర్‌లో పండిట్లు, బంగ్లాదేశ్‌లో హిందువులు ఊచకోతకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఇటీవల గోవధ మరింత పెరిగిపోయిందన్నారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మన దేశం, రాష్ట్రం ప్రశాంతంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. గోదావరి పుష్కరాలను కూటమి ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహి స్తుందని అన్నారు. అఖిలాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షురాలు మాతా పరావిద్యానందగిరి మాట్లాడుతూ అందరికి గురువు ఆ పరమాత్మేనన్నారు. హిందువులు మన సంస్కృతి, సంప్రదాయ పరిరక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో పలువురు మాతాజీలు, స్వామిజీలు, నిర్వహణ కమిటీ సభ్యులు గద్దే మునేశ్వరరావు, బళ్ళా సూర్యచక్రం, బలుసు సత్యనారాయణ, సుంకవల్లి రాము, ఆచంట సత్యనారాయణ, గన్నమని కృష్ణ, కరుటూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

- కొవ్వూరు డీఎల్‌పీవో అమ్మాజీ
- గోపాలపురంలోని చెత్తతో సంపద తయారీ కేంద్రం పరిశీలన



గోపాలపురంలో ఎస్‌డబ్ల్యూఎంయూను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో

గోపాలపురం, జనవరి 21(ఆంధ్రజ్యోతి): పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని డీఎల్‌పీవో వై.అమ్మాజీ అన్నారు. గోపాలపురం గ్రామ శివారులో ఉన్న చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుధ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. అందులో భాగంగానే నెలలో ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల నుసారం పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో తడి, పొడి చెత్త సేకరణతో పాటు మురుగునీటి నిర్వహణపై దృష్టిపెట్టి యుద్ధప్రతిపాదకన పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. దోమలు నిల్వ ఉండే ప్రదేశాలు గుర్తించి నియంత్రణ మందులు పిచికారీ చేయాలన్నారు. ఈ సందర్భంగా డీఎల్‌పీవో వెంట పంచాయతీ కార్యదర్శి అనురాధ, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు ఉన్నారు.

పరిశుభ్రత పాటించాలి



తాడిపర్రులో సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న అధికారులు

ఉంగ్రాజవరం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో భోజన పదార్థాలు తయారు చేసే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో వీఎస్ రామారావు అన్నారు. మంగళవారం మండలంలోని తాడిపర్రు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలను, ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సూచనలు చేశారు. విద్యార్థులకు త యారుచేసే మధ్యాహ్న భోజన పథకం ప్రాంతా లు పరిశుభ్రంగా ఉండాలని, భోజనం ప్రభుత్వ మెనూ ప్రకారం అందజేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే గ్రామంలో ఉపాధిహామీ పథకం నిధులు రూ.12 లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ ఎస్.ఏడుకొండలు, శానిటేషన్ కోఆర్డినేటర్ కత్తుల ప్రకాశ్, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

చేతివృత్తిదారులకు ప్రత్యేక శిక్షణ

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 21(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో వివిధ రకాలైన సేవలు అందించేవారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి మెరుగైన అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ కేతన్ గార్గ్ అన్నారు. కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం నగరపాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో సర్వీస్ ప్రొవైడర్ల మేళా నిర్వహించారు. ప్లంబర్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రీషియన్లు, ఏసీ రిపేర్లు, ఇన్‌స్టాలేషన్, గీజర్, రిఫ్రిజిరేటర్, వాషింగ్‌మిషన్, బ్యూటీషియన్లు, సెలూన్ సర్వీసెస్ (పురుషులు, స్త్రీలు)కు నేషనల్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తామన్నారు. అర్హులు నగరపాలక సంస్థలో మెప్మాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

సినిమా గైడ్

కొవ్వూరు

యువరాజ్‌మాల్ స్క్రీన్1	గేమ్ ఛేంజర్
వై.స్క్రీన్2	సంక్రాంతికి వస్తున్నాం
దేవిశ్రీ (గాయత్రి	-----
అనన్య	డాకు మహారాజ్

నిడదవోలు

వీ మ్యాక్స్	గేమ్ ఛేంజర్
రాధాకృష్ణ	డాకూ మహారాజ్
శ్రీగణపతి	సంక్రాంతికి వస్తున్నాం

దేవరపల్లి

శ్రీరామ్‌నాథ్	గేమ్ ఛేంజర్
త్రినాథ్	డాకూ మహారాజ్